ఉచిత పశు వైద్య శిబిరం ప్రారంభం

నవతెలంగాణ-నాగారం

మండలపరిధిలోని ఢీకొత్తపల్లి గ్రామంలో గురువారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని వైస్ఎంపీపీ గుంతకండ్ల మణిమాల ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఉచిత పశు వైద్యశిబిరంలో భాగంగా గేదెలకు నట్టల మందు నివారణమందు, ఎదకు రాని గేదెలకు బ్రూసోసిస్ వ్యాధి రాకుండా నివారణ టీకాలు, పరీక్షలు చేస్తామన్నారు.పాడి పశువులు ఉన్న రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచి యానాలనర్సింహారెడ్డి, ఎంపీడీఓ శోభారాణి, తుంగతుర్తి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి.రవి ప్రసాద్, మండల పశు వైద్యాధికారి బత్తులరవికుమార్,జేవీవో వై.నాగరాజు, ఎస్ఎల్టీ మురళీ, అటెండర్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు కాలువలో పడి ఒకరు మృతి

నవతెలంగాణ-తిరుమలగిరి

ప్రమాదవశాత్తు శ్రీరాంసాగర్ కాల్వలో జారిపడి ఒకరుమృతి చెందిన సంఘటన గురువారం తిరుమలగిరి మండలం జలాల్పురం గ్రామ సమీపంలోని రాజనాయక్ తండాలో చోటుచేసుకుంది.ఎస్సై శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం..కోట్యానాయక్తండాకు చెందిన ధరావత్ మాను ప్రమాదవశాత్తు శ్రీరాంసాగర్ కాలువలో పడి గల్లంతయ్యాడు.కాగా గ్రామస్తులు గాలింపు చేయగా మాను శవం కాలువలో దొరికింది.శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ఏరియాస్పత్రికి తరలించారు.మృతుడి భార్య ధరావత్ మాణిక్యమ్మ ఫిర్యాదు మేరకు కేసు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అభివృద్ధికి కేటాయించిన భూమిని కాపాడాలి

- **మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మండలం ఐలాపురం గ్రామంలో సర్వేనెంబర్ 15 లో గల భూమిని గ్రామ అభివృద్ధి కోసం కేటాయించారని, ఆ భూమిని కాపాడాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం ఆ గ్రామంలో ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూమిని గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో క్రీడాకారులకు, గ్రామ యువకులకు, చదివే విద్యార్థులకు ఆట స్థలం కోసం కేటాయించిన భూమిని ఆక్రమించుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. అలాంటి వారిపై వెంటనే చర్యలు తీసుకుని ఆ భూమిని గ్రామ అభివృద్ధికి కేటాయించాలని కోరారు. గతంలో అధికారులు ఆ స్థలాన్ని చూసి ఈ స్థలం ఆట స్థలానికి అనువుగా ఉందని వెంటనే ఆ ప్రదేశంలో క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేయాలని సూచించడం జరిగిందని, తర్వాత స్థానిక సర్పంచ్ ఈ భూమి నాది అని ఆ భూమినీ ఆక్రమించుకోవాలని చూస్తున్నారని, ఆ భూమి చుట్టూ కంచెలు వేశారని వెంటనే అధికారులు ఆ కంచెను తొలగించి కంచి వేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రవి నాయక్, మాజీ సర్పంచ్ హనుమాన్ నాయక్, ఉపసర్పంచ్ బానోతు వెంకటేశ్వర్లు, కృష్ణానాయక్, నాగేశ్వరరావు, సాయన్న, అశోక్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



గొర్రెల పంపిణీ పథకంలో నగదు బదిలీ కోసం

జీఎంపీఎస్ పాదయాత్రను జయప్రదం చేయండి

- **జీఎంపీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్**

నవతెలంగాణ-చౌటుప్పల్

రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకంలో నగదు బదిలీని అమలుచేయాలని డిమాండ్చేస్తూ ఈ నెల 8న మునుగోడు నుండి ప్రారంభమయ్యే జీఎంపీఎస్ పాదయాత్రను జయప్రదం చేయాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్ పిలుపునిచ్చారు. గురువారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని మార్కెట్ కమిటీ ఆవరణలో మునుగోడు నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నర్సింహా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మునుగోడు అసెంబ్లీ ఉప ఎన్నికల ముందు లబ్దిదారుల ఖాతాల్లో నగదు బదిలీ చేసిన ప్రభుత్వం మరోసారి గొల్ల కురుమలను మోసగించేందుకు సిద్ధమైందని విమర్శించారు. స్థానిక పశుసంవర్ధకశాఖ అధికారులు మునుగోడు నియోజకవర్గంలో నిరక్షరాస్యులైన లబ్ధిదారులతో, గొర్రెలు అమ్మిన వ్యక్తి పేరు రాయకుండా తెల్ల కాగితాలపై సంతకాలు చేయించుకుంటూ మధ్య దళారులకు ప్రభుత్వ సొమ్మును కట్టబెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ కుటిల ప్రయత్నాలను ప్రజలకు వివరించేందుకు జీఎంపీఎస్ పాదయాత్ర చేపడుతుందని, పాదయాత్రలో పెద్ద ఎత్తున లబ్దిదారులు, సామాజిక కార్యకర్తలు, సానుభూతిపరులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో యాదాద్రి, నల్లగొండ జిల్లాల కార్యదర్శులు అవిశెట్టి శంకరయ్య, మద్దెపురం రాజు, జిల్లా సహాయకార్యదర్శి కొండె శ్రీశైలం, సాగర్ల మల్లేశం, గజ్జి పాండు, నల్ల పర్వతాలు, గాజుల అంజయ్య, బద్దుల వెంకటేశ్వర్లు, దాసరి రమేశ్, తెల్సూరి సైదులు, గడగోటి జంగయ్య, కడగంచి వెంకటేశం, అరిగె బీరప్ప, వట్టి లింగస్వామి, జెనిగల యాదయ్య, మెట్టు నర్సింహా, కేసాని మల్లేశం పాల్గొన్నారు.





సీపీఐ(ఎం) బలోపేతానికి కృషి చేసిన రాములు

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్రెడ్డి**

నవతెలంగాణ-మునగాల

మండలంలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) నాయకుడు మామిడి రాములు గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేశారని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లునాగార్జున్రెడ్డి అన్నారు.గురువారం రాములు మృతి చెందగా ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. గురువారం మృతి చెందాడు.అనంతరం మాట్లాడుతూ రాములు రోడ్డు ప్రమాదంలో చనిపోవడం బాధాకరమన్నారు.గ్రామంలో పార్టీ, ప్రజాసంఘాల బలోపేతానికి ఎనలేని కృషి చేశారన్నారు.ఆయనఅకాల మృతి పార్టీకి తీరనిలోటన్నారు.అనంతరం రాములు కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలిపారు.అనంతరం జరిగిన అంతిమయాత్రలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, నెమ్మాది వెంకటేశ్వర్లు, కోట గోపి,పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు సైదులు, మిట్టగణుపుల ముత్యాలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు,పార్టీ మండల కార్యదర్శి చందాచంద్రయ్య, దేశిరెడ్డి స్టాలిన్రెడ్డి, శాఖ కార్యదర్శి నందిగామ సైదులు, రావులపెంట బ్రహ్మం, రేఖ లింగయ్య,రావులపెంట వెంకన్న, ఇంటూరి హుస్సేన్, రాములు యానాల సోమయ్య, నాగరాజు, రత్నరాజు, పాల్గొన్నారు.



13న జాతీయ రహదారి దిగ్బంధం

- **ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ**

నవతెలంగాణ-నకిరేకల్

ఎస్సీ వర్గీకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా ఈ నెల 13న హైదరాబాద్ విజయవాడ రహదారి దిగ్బంధం చేస్తున్నట్టు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తెలిపారు. గురువారం స్థానిక లక్ష్మీనారాయణరెడ్డి ఫంక్షన్ హాల్లో ఎమ్మార్పీఎస్ రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ29 ఏండ్లుగా బీజేపీ ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా మాట్లాడుతూ నేడు సంపూర్ణ మెజార్టీతో అధికారంలోకి వచ్చిన తర్వాత కాలయాపన చేస్తుందన్నారు. వర్గీకరణకు అనుకూలంగా 1996 లో ఆంధ్రప్రదేశ్ తిరుపతిలో జరిగిన సభలో బీజేపీ తీర్మానం చేసి మేనిఫెస్టోలో పెట్టుకుందని గుర్తు చేశారు. తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని, బీజేపీ నాయకులు యూపీఏ ప్రభుత్వానికి లేఖలు రాసారని పేర్కొన్నారు. వర్గీకరణ చేయకుండా తెలుగు రాష్ట్రాలలో బీజేపీ అధికారంలోకి ఎలా వస్తుందో చూస్తామన్నారు. వర్గీకరణ సాధించేంతవరకు ఉద్యమ కార్యాచరణ కొనసాగిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, ఎంఈఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.65 లక్షలు మంజూరు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

మండలంలోని అనాజిపురం గ్రామానికి సీసీ రోడ్ల నిర్మాణానికి ఉపాధి హామీ కింద 35 లక్షలు, ఎమ్మెల్యే సహకారంతో రూ.30 లక్షలు మొత్తం 65 లక్షల మంజూరు చేసినట్టు ఎంపీటీసీల ఫోరం జిల్లా కన్వీనర్, సీపీఐ(ఎం) నాయకురాలు గునుగుంట్ల కల్పన శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. గురువారం స్థానికంగా ఆమె విలేకర్లతో మాట్లాడుతూ సీసీ రోడ్లకు రూ.65 లక్షలు మంజూరు చేసినందుకుగాను ఎమ్మెల్యే శేఖర్ రెడ్డికి సర్పంచ్ ఎదునూరి ప్రేమలత మల్లేశంతో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ మైలారం వెంకటేష్, వార్డ్ మెంబెర్స్ గోగు శ్రీను, పిట్టల వెంకటేష్ పాల్గొన్నారు..



ఫర్నిచర్ ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ -ఆలేరురూరల్

మండలంలోని కొలనుపాక గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై వాటర్ ట్యాంకులు ఫర్నిచర్లు గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేయడంతో గురువారం బస్ స్టేషన్ ముందు లబ్ధిదారులు రాస్తారోకో నిర్వహించారు గమనించిన స్థానికులు ఆలేరు పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వడంతో వారు వెంటనే వచ్చి ధ్వంసమైన వాటర్ ట్యాంకును ఫర్నిచర్ ను పరిశీలించి తొందర్లోనే దుండగులను పట్టుకుని శిక్షిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు చాడ రేణుక, వలిగొండ లక్ష్మి ,జంగా కమల, బాలమణి ,విజయలక్ష్మి ,విజయ ,సుజాత, ఉపేంద్ర పాల్గొన్నారు.

కంటి వెలుగుతో పేదల జీవితాల్లో కొత్త వెలుగులు: ఎంపీపీ

నవతెలంగాణ - రాజాపేట

కంటివెలుగుతో పేదల జీవితాల్లో కొత్త వెలుగులు వస్తున్నాయని ఎంపీపీ గోపగాని బాలమణియాదగిరిగౌడ్, సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని జాల గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన కంటి వెలుగు గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీపీ, డాక్టర్స్ ని గ్రామ సర్పంచ్ శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సునీత లక్ష్మారెడ్డి, మండల వైద్యాధికారి డాక్టర్ సుప్రియ, డాక్టర్ భరత్ కుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్, ఆప్తో మెట్రిస్ట్ కవిత, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు అంగన్వాడి టీచర్లు వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

రిటైర్డ్ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగేశ్వరాచారికి వినతిపత్రం అందజేశారు. ఇటీవలనే పెన్షనర్స్ జిల్లా నూతన కమిటీ ఎన్నికొగా, మర్యాదపూర్వకంగా కాలిసినట్లు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో జిల్లా కమిటీ అధ్యక్షులు కడారు రమేష్ బాబు, గౌరవ సలహాదారు పోలి శంకర్ రెడ్డి, ఎం బాలేశ్వర్ ఉన్నారు.

బాటను పునరుద్ధరించాలని కాలనీవాసుల రాస్తారోకో



నవతెలంగాణ- రామన్నపేట

మండల కేంద్రంలోని పాత హరిజనవాడలో కాలనీ ఏర్పడిన నాటి నుండి ఉన్న బాటను ఇద్దరు వ్యక్తులు ఆక్రమించి బాటలేకుండా చేశారని బాటను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ కాలనీవాసులు గురువారం సుభాష్ సెంటర్ లోని భువనగిరి - చిట్యాల రహదారిపై రాస్తారోకో బాటకు అడ్డంగా కూడా నిర్మించడం మూలంగా రాకపోకలు పూర్తిగా లేకుండా పోయాయని కాలనీలోని వాసులకు ఇతర సౌకర్యాలు అందని పరిస్థితి ఏర్పడిందని బాటను పునరుద్ధరించే వరకు ఆందోళన కొనసాగిస్తామంటూ బైటాయించారు. రెండు వైపులా వాహనాలు నిలిచిపోవడంతో పోలీసులు రాస్తారోకో చేసే ప్రదేశానికి వచ్చి కాలనీవాసులతో మాట్లాడి సంబంధిత అధికారులకు విషయాన్ని చేరవేసి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని స్థానిక ఎస్సై లక్ష్మయ్య హామీ ఇచ్చాడు. దీంతో వారు రాస్తారోకో విరమించారు. ఈ రాస్తారోకోలో పిల్లలు, మహిళలతో సహా కాలనీవాసులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

నవతెలంగాణ -ఆలేరుటౌన్

మండల కేంద్రంలో పదో వార్డులో ఇటీవల ముక్కిడి శ్రీనివాసు, ఆలేటి బాలరాజు భార్య ఆలేటి లత అనారోగ్యంతో మృతిచెందగా గురువారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ పడాల శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పస్తం ఆంజనేయులు, మల్ రెడ్డి నరసింహారెడ్డి, తోట వెంకటయ్య, పత్తి రాములు,నంద గంగేష్, బందెల సుభాష్, జహంగీరు పులిపలుపుల మహేష్, పేరపు ఆనందు, వడ్డేమాన్ కిషన్, రామోజీ హరి ,ఐలి సందీప్ పాల్గొన్నారు.



జాతీయ తైక్వాండో పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-చౌటుప్పల్

జిల్లా కేంద్రంలో జనవరి 22న నిర్వహించిన జిల్లాస్థాయి తైక్వాండో టోర్నమెంట్లో సెలక్షన్తోపాటు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో చౌటుప్పల్ పట్టణంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చి బంగారు, వెండి పతకాలు సాధించి, జాతీయస్థాయికి ఎంపికయ్యారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులు బట్టు నందిని, బట్టు తేజస్విని, పాండాల సాత్విక, కాసాని జాహ్నవిలను గురువారం ప్రిన్సిపాల్ దీప, కోచ్ సైదులుగౌడ్ అభినందించారు.

ముగిసిన చెరువుగట్టు వార్షిక బ్రహ్మోత్సవాలు

- **ఘనంగా గ్రామోత్సవం..**
- **ఆకట్టుకున్న మహిళ కోలాటం..**

నవతెలంగాణ-నార్కట్పల్లి



ప్రముఖ దైవ క్షేత్రమైన చెరువుగట్టులోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా గత ఐదు రోజులుగా కొనసాగి గురువారం స్వామివారికి ఏకాంత సేవలు చెరువుగట్టు ఎల్లారెడ్డిగూడెం గ్రామాల్లో నిర్వహించిన గ్రామోత్సవంతో శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఈ వేడుకల్లో అంతర్ రాష్ట్రాల నుంచి సుమారు నాలుగు లక్షల మంది భక్తులు దర్శించుకున్నారని ఆలయ అధికారులు పేర్కొంటున్నారు.

ఘనంగా గ్రామోత్సవం..

స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో చివరి ఘట్టమైన గ్రామోత్సవం కార్యక్రమం అత్యంత వైభవంగా గురువారం సాయంత్రం అమ్మవారి గుడి నుంచి ప్రారంభమైంది ఈ గ్రామోత్సవం కార్యక్రమాన్ని ఫెస్టివల్ స్పెషల్ ఆఫీసర్ దేవాదాయ శాఖ సహా కమిషనర్ మహేంద్ర కుమార్ జండా ఊపి ప్రారంభించారు ఆలయ ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ అర్చకులు రాంబాబు శర్మ సతీష్ శర్మలచే ప్రత్యేకంగా పూజలు నిర్వహించి గ్రామోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీ పార్వతి రామలింగేశ్వర ఉత్సవ విగ్రహాలను మండల పరిధిలోని చెరువుగట్టు ఎల్లారెడ్డిగూడెం గ్రామ ప్రజల్లో పురవీధుల్లో ఊరేగించారు స్వామివారిని దర్శించుకునేందుకు ఆయా గ్రామాల ప్రజలు ప్రత్యేకంగా జలాభిషేకం చేసి స్వాగతం పలికారు.

ఆకట్టుకున్న మహిళ కోలాటం..

వార్షిక బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా శ్రీ పార్వతి రామలింగేశ్వర ఉత్సవ విగ్రహాల ఊరేగింపు కార్యక్రమంలో మహిళలు ప్రత్యేకంగా వేషాధారణతో కోలాటం వేస్తూ ఆకట్టుకున్నారు. చెరువు గట్టు ,ఎల్లారెడ్డిగూడెం గ్రామాల్లో ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్ పై ఆసీనులు చేసి ఊరేగిస్తుండగా ట్రాక్టర్కు ముందు భాగంలో మహిళలు కోలాటం వేస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ వేడుకల్లో ఆ గ్రామ సర్పంచ్ మల్ల బాలకృష్ణ ఆలయ అధికారులు తిరుపతిరెడ్డి ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, శంకర్ వంశీ, నరేష్ ,భరత్ లతో పాటు అర్చకులు పాల్గొన్నారు.





నియామక పత్రాలు అందజేత

నవతెలంగాణ-నార్కట్ పల్లి



ఐసీడీఎస్ నకిరేకల్ ప్రాజెక్టు పరిధిలోగల అంగన్‌వాడీ టీచర్లు అంగన్వాడి సహాయ కులుగా నూతనంగా నియమించబడ్డ వారికి స్థానిక శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల ద్వారా మహిళలకు పూర్తిస్థాయిలో ఆరోగ్యం, విద్య, వైద్యం అందే విధంగా కృషి జరుగుతుందన్నారు. నకిరేకల్ ప్రాజెక్ట్ పరిధిలో గల నకిరేకల్, కేతేపల్లి, కట్టంగూర్, నార్కట్ పల్లి, చిట్యాల మండలాలలో అంగన్వాడీ టీచర్స్ పోస్టులు 3, ఆయా పోస్టులు 16 మందికి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ నకిరేకల్ ప్రాజెక్టు సీడీపీఓ ఆశ్ర అంజుమ్, సూపర్వైజర్లు సరిత, అంజలి, కళావతి, సునీత తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ-నకిరేకల్



టీఎస్ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ రీజనల్ మేనేజర్ ఎస్. శ్రీదేవి పేర్కొన్నారు. గురువారం నకిరేకల్ మెయిన్ సెంటర్లో బస్సు పాస్ కౌంటర్‌ను ప్రారంభించి మాట్లాడారు. ప్రయాణికులను సురక్షితంగా సౌకర్యంగా తమ గమ్యస్థానాలకు చేర్చుటకు టీఎస్ ఆర్టీసీ ముందంజలో ఉందన్నారు. ఎంఎస్‌టీ టికెట్ తో 20 రోజుల డబ్బులు చెల్లించి నెల మొత్తం ప్రయాణించవచ్చున్నారు. వికలాంగులకు 50 శాతం, విద్యార్థులకు రాయతీపాసులు కల్పిస్తుందన్నారు. బస్సు పాస్ కౌంటర్ ప్రతిరోజు ఉదయం 6 నుండి 10 గంటల వరకు సాయంత్రం నాలుగు నుండి ఏడు గంటల వరకు తెరచి ఉండునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, సూర్యాపేట డిఎంబి సురేందర్, కంట్రోలర్ ఎంఏ మన్నన్, నగేష్, రాధాకృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గ్రామాలాభివృద్ధికి ప్రభుత్వం కృషి

- **ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

నవతెలంగాణ-చింతపల్లి



గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. గురువారం మన ఊరు -మన ప్రభుత్వం-మన పథకాలు" కార్యక్రమంలో భాగంగా చింతపల్లి మండలం ప్రశాంత పూరి తండాలో రూ.20లక్షల సీసీ రోడ్లు, రూ.20లక్షలతో నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ నూతన భవనానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మెన్, చింతపల్లి జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ కేతావత్ బంగారి జగన్‌నాయక్, ఉప సర్పంచ్ ఇస్లావత్ పరమేష్, ఎంపీటీసీ కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్య సాగర్ రావు,మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోపిడి కిష్టారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

మన ఊరు మన బడి పథకంతో ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి పాఠశాలలను బలోపేతం చేస్తుందని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. గురువారం చింతపల్లి మండలం పొల్లెపల్లిరాంనగర్‌లో రూ.26లక్షలతో పాఠశాలలో మన ఊరు-మన బడి మొదటి విడత కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మెన్ , చింతపల్లి జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్ ఈరటి పద్మ శేఖర్ యాదవ్,యస్.యం.సి ఛైర్మన్ కాసోజు చిన్న బ్రహ్మచారి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్య సాగర్ రావు, బీసీ సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో వ్యవసాయ రంగాన్ని విస్మరించారు

- **కార్పోరేట్‌లకు అనుకూలంగా బడ్జెట్**
- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి**

నవతెలంగాణ-నల్లగొండ



కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించారని, కార్పోరేట్‌లకు అనుకూలంగా బడ్జెట్ ఉందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి విమర్శించారు. గురువారం నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వ్యవసాయ రంగంలో పెట్టుబడులు పెరగడం, పంటల దిగుబడులు తగ్గడంతో రైతాంగం తీవ్రంగా అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలకు గతంలో మద్దతు ధరల చట్టం చేస్తామని ప్రకటించిన నేటి బడ్జెట్లో ప్రస్తావించ లేదన్నారు. అన్ని వ్యవసాయ పంటలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలన్నారు. డీజిల్, పెట్రోల్, గ్యాస్, ఎరువులపై సబ్సిడీలు తగ్గించడం ద్వారా ప్రజలపై మరింత భారం వేశారని ఆందోళన వ్యక్తం చేశారు. తీవ్రంగా ఉన్న నిరుద్యోగ సమస్య పరిష్కారానికి బడ్జెట్‌లో ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న వివిధ సంస్థల్లో సుమారు 15 లక్షల పైగా ఉద్యోగ ఖాళీలు ఉన్నప్పటికి వాటిని భర్తీ చేయడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. కీలక రంగాలైన విద్య ప్రజా వైద్యానికి ఎలాంటి కేటాయింపులు పెంచకపోవడం దారుణమన్నారు. నల్లగొండ ఉమ్మడి జిల్లాలో ఉన్న అన్ని రైల్వే స్టేషన్స్ ఆధునికరణ, బీబీనగర్ నుండి నడికుడి వరకు డబ్లింగ్ పనులు గురించి ప్రస్తావించకపోవడం, కాజీపేట నుండి మాచర్ల వరకు గతంలో ప్రతిపాదించిన రైల్వే లైన్‌కు నిధులు కేటాయించకపోవడం శోచనీయమన్నారు. మొత్తం బడ్జెట్‌ను పరిశీలిస్తే పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసేదిగా ఉందని, పేద మధ్యతరగతి ప్రజలపై ఈ బడ్జెట్‌లో అనేక భారాలు వేసిందని చెప్పారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత దెబ్బతీసే విధంగా ఈ బడ్జెట్ ఉందని తెలిపారు. వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయించలేదన్నారు. ఇది ప్రజా వ్యతిరేకమైన బడ్జెట్ ఈ బడ్జెట్‌కి వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించాలని, నిర్మాణాత్మక పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, సూర్యాపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యాదగిరిరావు, యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరిక

- **జడ్పీ చైర్మెన్ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి**

నవతెలంగాణ-నార్కట్ పల్లి



బీఆర్ఎస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య, జెడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం నార్కట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో కట్టంగూర్ మండలం అయిటిపాముల గ్రామ పంచాయతీ పరిధిలోని రసూల్‌గూడెం గ్రామానికి చెందిన 200 మంది వివిధ పార్టీల నాయకులు పీఏసీఎస్ చైర్మెన్ నూక సైదులు ఆధ్వర్యంలో జెడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రతీ బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పార్టీలో చేరిన వారిలో దొమ్మాటి గణేష్, ముత్యాల మల్లేష్, చిర్రబోయిన మల్లేష్, ముక్కర నాగరాజు, బొబ్బలి శంకర్, ముక్కర విజయ్ కుమార్, కందుల కృష్ణ, గోలి నాగరాజు, తిరుగుడు గంగులు, చిర్రబోయిన పద్మ, గజ్జి సక్కుబాయి, జంగిలి యాలేందర్ తదితరులు ఉన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని నల్లగొండ పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ. రమణచారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నల్లగొండ పట్టణంలోని నాలుగు వార్డులలో కంటి వెలుగు శిబిరాలు ప్రారంభమైనట్టు పేర్కొన్నారు. పట్టణంలోని 18 వ వార్డు పానగల్ రోడ్‌లోని స్వరాజ్ భవన్‌లో, 22వ వార్డు శ్రీనివాస కాలనీ అంబేద్కర్ భవన్‌లో, 26వ వార్డు గాంధీనగర్‌లో, 33 వ వార్డు తిరుమల నగర్‌లోని క మ్యూనిటీ హాల్లో శిబిరాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. నేటి నుండి పట్టణంలోని 5వ వార్డు మహిళా ప్రాంగణంలో, 19వ వార్డ్ సంజయ్ గాంధీనగర్‌లోని కమ్యూనిటీ హాల్లో కంటి వెలుగు శిబిరాలు ప్రారంభమవుతాయని తెలిపారు.

విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిన బడ్జెట్

- **తెలంగాణకు తీవ్ర అన్యాయం : ఎస్ఎఫ్ఐ**

నవతెలంగాణ-దామరచర్ల



కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్‌లో విద్యారంగం పట్ల తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శించినట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ తెలిపారు. దామరచర్లలో జరుగుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో గురువారం వారు మాట్లాడారు. పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన 2023 బడ్జెట్లో ఇటీవలి కాలంలో లేవనెత్తిన దాదాపు అన్ని విద్యారంగ అవసరాలను, దేశ విద్యార్థుల, సంస్థల డిమాండ్లను విస్మరించిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యారంగానికి ఈ బడ్జెట్‌లో నిర్దిష్ట ప్రకటనలు ఏమి బీజేపీ ప్రభుత్వం చేయలేదన్నారు. ఇది ప్రభుత్వ విద్యపై ఉన్న నిర్లక్ష్యాని తెలియజేస్తుందన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మొత్తం బడ్జెట్ ప్రసంగంలో ఒక్కసారి కూడా 'ప్రభుత్వ విద్య' అనే పదాన్ని ప్రస్తావించలేదని చెప్పారు. దీనిని బట్టి ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్థం చేసుకోవచ్చని చెప్పారు. బడ్జెట్ ప్రసంగం మొత్తం విద్య ప్రభుత్వ బాధ్యత అనే భావన నుండి ప్రభుత్వం తప్పుకుంటున్నట్టు ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కేంద్ర విద్యాసంస్థలను నిర్లక్ష్యం చేసిందన్నారు. ఐఐటి హైదరాబాద్, మను,టిస్,లాంటి విద్యాసంస్థల అభివృద్ధి కోసం తగిన బడ్జెట్ లేదని చెప్పారు. గిరిజన యూనివర్శిటికి కేవలం 39 కోట్లు మాత్రమే కేటాయింపు చేశారని చెప్పారు. మధ్యాహ్న భోజనం, కొత్త విద్యాసంస్థల ఏర్పాటు గురించి ప్రస్తావన లేదన్నారు. కేంద్రీయ విద్యాసంస్థల అభివృద్ధికి కూడా బడ్జెట్ నిధులు లేవని చెప్పారు. తెలంగాణ విద్యారంగానికి తీవ్ర నిర్లక్ష్యం చేయడాన్ని నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా ఆందోళనల కార్యక్రమాలకు ఎస్ఎఫ్ఐ పిలుపు నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి కోర్ర సైదానాయక్, జిల్లా సహాయ కార్యదర్శి రమవత్ లక్ష్మణ్, బుడిగ వేంకటేష్, కొర రమేష్, బిట్టు రేణుక, రవిందర్, మూడవత్ జగన్‌నాయక్, దామరచర్ల మండల కార్యదర్శి ధీరవత్ వీరన్న, ఉపేందర్ , సూర్య , రమేష్, ఆకాష్, న్యూమాన్ ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు

- **బహుమతులు అందజేసిన ఎమ్మెల్సీ కోటిరెడ్డి**


నవతెలంగాణ-పెద్దవూర



పెద్దవూర మండలం తుంగతుర్తి గ్రామంలో శ్రీ స్వయంభూ పార్వతి సమేత సోమేశ్వర స్వామి ఉత్సావాల సందర్భంగా గత మూడు రోజుల నుంచి బీఆర్ఎస్ మండల నాయకులు పల్లెబోయిన సత్యనారాయణ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి ఇన్విటేషన్ కబడ్డీ పోటీలు బుధవారం అర్ధ రాత్రితో ముగిశాయి. మూడు రోజులుగా ఆకట్టుకున్న ఈ పోటీలకు ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల నుంచి 12 జట్లు పాల్గొన్నాయి. ఈ ఉత్సావాలకు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ. కోటిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ పోటీలలో మొదటి బహుమతి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జట్టు మొదటి బహుమతి రూ.70,000 లు, రెండవ బహుమతి మిషన్ విజయవాడ 50,000, మూడవ, నాలుగవ బహుమతులు రాజమండ్రి జ్యోతి క్లబ్ ప్రకాశం సంయుక్తంగా 65,000, ఐదవ, ఆరవ బహుమతులు ఖమ్మం తుంగతుర్తి జట్లు సంయుక్తంగా 35,000, ఏడవ బహుమతి సూర్యాపేట జట్టు 12,000 లు, ఎనిమిదవ బహుమతి నవశక్తి హైదరాబాద్ 10,000 లు, తొమ్మిదవ బహుమతి మెదక్ 7,000 లు ప్రైజ్ మనీ, షీల్డులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చెన్ను అనురాధసుందరెడ్డి, తిరుమలగిరి సాగర్ ఎంపీపీ భగవాన్ నాయక్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెనిగడ్ల పీఏసీఎస్ చైర్మెన్ కేవీ.రామారావు, రాష్ట్ర యువ నాయకులు మన్నెం రంజిత్ యాదవ్, సర్పంచ్ నడ్డి లింగయ్యయాదవ్, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కొట్టే ఏడుకొండలు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు గార్లపాటి శేఖర్, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు రావులపాటి భాస్కర్, మోసంగి సర్పంచ్ కృష్ణ ప్రసాద్, మాజీ సర్పంచ్ గార్లపాటి యాదమ్మ, బీఆర్ఎస్ జిల్లా నాయకులు నాగెండ్ల కృష్ణా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చేతివృత్తుదారుల జిల్లా సదస్సును జయప్రదం చేయండి

నవతెలంగాణ-మిర్యాలగూడ



చేతివృత్తిదారుల జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్ పిలుపునిచ్చారు. చేతివృత్తుదారుల సమన్వయ కమిటీ సమావేశం స్థానిక మిర్యాలగూడ అమరవీరుల స్మారక భవనంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభాలో సగభాగమైన చేతివృత్తిదారులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రపంచీకరణ సరళీకరణ, ఆర్థిక విధానాల వల్ల వృత్తులు నిర్వీరం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2023 సంవత్సరం బడ్జెట్లో చేతివృత్తుదారులకు 20,000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. చేతివృత్తిదారులను అన్ని విధాల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చౌగాని సీతారాములు, నియోజకవర్గ కన్వీనర్ పొదిల్ల శ్రీనివాసు, ప్రత్తిపాక అప్పారావు, గురువయ్య, అంజయ్య, వెంకటయ్య, దానేలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులను నిరాశ పరిచిన కేంద్ర బడ్జెట్


- **బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు దశరథ్‌నాయక్**

నవతెలంగాణ-మిర్యాలగూడ

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉద్యోగులను తీవ్ర నిరాశ పరిచిందని బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ దశరథ్‌నాయక్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పన్ను మినహాయింపు 7 లక్షలకు పెంచమని పేర్కొంటున్న పన్ను స్లాబు 3 లక్షలు దాటితే 5శాతం పన్ను వేయడం సరైంది కాదన్నారు. 4 లక్షల నుండి 5 లక్షలకు 10శాతం పన్ను విధించడం ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేయడమేనన్నారు. గతంలో 5 లక్షల వరకు ఏ పన్ను లేదన్నారు. ఇపుడు 3 లక్షలు దాటితే పన్ను కట్టాల్సి వస్తుందన్నారు. గతంలో 7 లక్షలలోపు 26 వేలు పన్ను పడితే ఇపుడు 60 వేలు పన్ను కట్టాల్సి ఉందన్నారు. కేంద్ర బడ్జెట్‌తో ఉద్యోగ ఉపాధ్యాయులు పన్నుల భారంతో ఇబ్బదులు పడాల్సి వస్తుందన్నారు. 10 లక్షల వరకు ఎటువంటి పన్నులు లేకుండా బడ్జెట్‌లో సవరణ చేయాలని కోరారు. ఈ సమావేశంలో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు గోపి నాయక్, శ్రీను నాయక్, కొట్యానాయక్, మోతిలాల్, లాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాన్ని విడుదల చేసిన ఎస్పీ

నవతెలంగాణ-నల్లగొండ రూరల్



ఫిబ్రవరి 10న జరగబోయే సమాచార హక్కు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర కార్యవర్గ సమావేశం కరపత్రాన్ని జిల్లా ఎస్పీ అపూర్వరావు గురువారం కరపత్రాన్ని తన కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మెన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు మాట్లాడారు. ప్రజలు సమాచార హక్కుగా ప్రయోగించే నైపుణ్యాన్ని తయారు చేయడమే సమాచార హక్కు పరిరక్షణ సమితి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో జలసాన సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు దుశ్చేర్ల సత్యనారాయణ, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ బండమీది అంజయ్య, జిల్లా కన్వీనర్ కత్తి భాస్కర్ రెడ్డి, జిల్లా మహిళా కన్వీనర్ సదా లక్ష్మీ, జిల్లా మహిళా కో కన్వీనర్ దుబ్బ కొండమ్మ, సీనియర్ సభ్యులు జనుగు జ్యోతిరెడ్డి, వెంకట్‌రెడ్డి, ఓరుగంటి స్వామి, రాపర్తి మల్లేష్ , కొరుగోలు ప్రభాకర్‌రెడ్డి, శివకుమార్, తెలంగాణ రాష్ట్ర కో కన్వీనర్ చేపూరి సతీష్ పాల్గొన్నారు.



క్యాంపు క్వార్టర్లు శాశ్వతంగా ఇవ్వాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని 41వ వార్డు ఎన్నెస్పీ క్యాంపు కాలనీలోని క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న వారికి పర్మనెంట్ చేయాలని సాధన సమితి సభ్యులు కోరారు. గురువారం వార్డు కౌన్సిలర్ అమృతం ఉండ్ర సతీశ్ ఆధ్వర్యంలో క్యాంపు క్వార్టర్స్ సాధన కమిటీ సమావేశం జరగ్గా పలువురు సభ్యులు మాట్లాడారు. 45 ఏండ్లుగా క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్నామని, శిథిలావస్థ చేసిన వాటికోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేసినట్టు పేర్కొన్నారు. జీఓ. 58, 59ల కింద తాము నివాసం ఉంటున్న క్వార్టర్లు తమకే శాశ్వతంగా కేటాయించాలని కోరారు. అనంతరం 25 మందితో నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్ష, కార్యదర్శులుగా ముత్తు లింగం, కుక్కడపు, సయ్యద్, మహేష్, లక్ష్మయ్య, గంగాధర్, బిక్షం, జాని, బాస్కర్, విజయ్ తదితరులు ఎన్నికయ్యారు. త్వరలో కార్యాచరణను ప్రకటిస్తామని కమిటీ పేర్కొన్నారు.

చలో హైదరాబాద్ మహా ధర్నాను జయప్రదం చేయండి

- **వ్యకాస జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్నవెంకులు**

నవతెలంగాణ-కేతపల్లి



ఈనెల 9న నిర్వహించనున్న చలో హైదరాబాద్ మహాధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్నవెంకులు పిలుపునిచ్చారు. గురువారం కేతపల్లి మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వం క్యాంపెన్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఇండ్ల స్థలాల కోసం అనేక జిల్లాలలో గుడిసెలు వేసుకున్న పేదలకు గత ఆరు నెలలుగా రాష్ట్రవ్యాప్తంగా శాంతియుతంగా ఆందోళనలు నిర్వహిస్తున్న పేదలకు పట్టాలు ఇచ్చి ఇండ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. కొన్ని గ్రామాలలో, పట్టణాలలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తయిన పేదలకు కేటాయించలేదని తక్షణమే పేదలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం లక్షలాది మంది పేదలు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. సొంత ఇల్లు లేకపోవడం వల్ల పేదలు తాము చేసిన కష్టాన్ని అద్దెకే చెల్లించుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఇచ్చిన హామి ప్రకారం ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలనే డిమాండ్ల సాధన కోసం ఈనెల 9న హైదరాబాద్‌లో నిర్వహించే మహాధర్నాలో లబ్ధిదారులందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి లుర్దు మారయ్య, జిల్లా నాయకులు వీరబోయిన సౌండయ్య జటంగి పల్లయ్య, లక్ష్మి, ముత్తయ్య పాల్గొన్నారు.

విలేకరిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ

యాదాద్రి భువనగిరి జిల్లాలోని మోత్కూరు మున్సిపాలిటీపై వార్త రాసిన నవతెలంగాణ విలేఖరి యాదగిరిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఆయూబ్ డిమాండ్ చేశారు. దాడిని నిరసిస్తూ గురువారం ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపి కార్యాలయంలోని డీఏఓ రాధాకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పత్రిక స్వేచ్ఛను కాపాడాలని కోరారు. వాస్తవాలు వెలుగులు తెస్తున్న విలేకరులపై దాడులు చేయడం అమానుషమన్నారు. వార్తల్లో వాస్తవాలు లేకపోతే ఖండించాలి తప్ప దాడులు చేయడం సరైనది కాదన్నారు. విలేకరులపై దాడులకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. యాదగిరిపై దాడి చేసిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ఖాజా హమీదుద్దీన్, సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జీ. వెంకన్న, జర్నలిస్టులు మహేష్, మంద సైదులు, ఖాజా నాజీముద్దీన్, రామకృష్ణ, నాగరాజు, శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



పెద్దవూర

పెద్దవూర : యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం నవతెలంగాణ రిపోర్టర్ అవిశెట్టి యాదగిరిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని నాగార్జున సాగర్ నియోజకవర్గ టీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు మూల శేఖర్‌రెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కూన్‌రెడ్డి నాగిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఎస్ఐ పరమేషకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నిత్యం ప్రజలలో మమేకమై సమస్యలపై వార్తలు రాస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉన్న జర్నలిస్టులపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. దాడిచేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో సాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలలో టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు స్థానిక ఎస్ఐ పరమేషకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజేఎఫ్ మండల కార్యదర్శి రమావత్ శోభన్ బాబు, ఉపాధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, జాతావత్ రవీందర్, గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు బాలునాయక్, సీపీఐ(ఎం) నాయకులు దోరేపల్లి మల్లయ్య పాల్గొన్నారు.

నరసింహారెడ్డికి అంతిమ వీడ్కోలు

నవతెలంగాణ-చండూర్



సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, వైస్ ఎంపీపీ మందడి నరసింహారెడ్డి సీపీఐ శ్రేణులు, కార్యకర్తలు, వివిధ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని అంతిమ వీడ్కోలు పలికారు. పుల్లెంల గ్రామం మొత్తం ఎరుపుమయం అయింది. ఆటపాటలతో, కోలాటాలతో, ప్రజానాట్యమండలి నృత్యాలతో అంతిమ యాత్ర సాగింది. మండలంతో పాటు చుట్టుపక్కల గ్రామ ప్రజలు నాయకులు కార్యకర్తలు అభిమానులు కన్నీరు మున్నీరయ్యారు. ప్రజా నాయకుడు లేడని జీర్ణించుకోలేకపోతున్నారు. తమ నాయకుని చివరిసారి చూడడానికి తండోపతండాలుగా తరలివచ్చారు. ఆయన మృతదేహానికి సీపీఐ పార్టీ శ్రేణులు, వివిధ పార్టీల నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాతీయ కౌన్సిల్ సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి మాట్లాడారు. నరసింహారెడ్డి చేసిన పలు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, జాతీయ కౌన్సిల్ సభ్యులు ఉజ్జిని రత్నాకర్ రావు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, బొట్టు శివకుమార్, మండల కార్యదర్శి మొగుదాల వెంకటేశం ఎంపీపీ పల్లె కళ్యాణి రవికుమార్, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కమిషనర్ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న వ్యక్తి అరెస్టు

నవతెలంగాణ-నల్లగొండ



గత కొద్ది రోజులుగా నల్లగొండ పట్టణంలో లేబర్ కమిషనర్ పేరుతో షాపు ఓనర్లను బెదిరిస్తూ డబ్బులు వసూలు చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు టూ టౌన్ ఎస్ఐ రాజశేఖర్ రెడ్డి గురువారం తెలిపారు. వైయస్సార్ కడప జిల్లా కోడూరు మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన బిళ్ల నాగేశ్వరరావు గత నవంబరు నెల లో నల్లగొండ పట్టణంలోని హైదరాబాద్‌రోడ్‌లో సునీత సెల్ పాయింట్ ఓనర్ పుట్టముత్తుల రాజును బెదిరించి అతని షాపు లైసెన్స్ కాన్సిల్ చేస్తామని బెదిరించాడు. షాపు ఓనర్ భయపడి తన పేటీఎం ద్వారా అట్టి నకిలీ లేబర్ కమిషనర్‌కు డబ్బులు కొట్టాడు. వెంటనే బస్ స్టాండ్ సమీపంలోని మాస్ సెల్ షాపు ఓనర్ మహమ్మద్‌ను డబ్బుల కోసం బెదిరించాడు. డబ్బులు చెల్లించిన తర్వాత వారిని తర్వాత లేబర్ ఆఫీసుకు వచ్చి రశీదు తీసుకొమ్మని చెప్పాడు. ఆ షాపు ఓనర్ వెంటనే లేబర్ ఆఫీసుకు విచారించగా ఆ వ్యక్తి నకిలీ లేబర్ కమిషనర్ అని తేలిపోయింది. దీంతో మోసపోయిన షాపు యజమానులు జిల్లా లేబర్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. లేబర్ కమిషనర్ మాధరాజు రాజు విచారణ జరిపి ఆ లేబర్ కమిషనర్ పేరు మీద తీసుకున్న డబ్బులు స్క్రీన్ షాట్స్, అతడు షాపు ఓనర్‌లతో మాట్లాడిన సెల్ ఫోను సంభాషణ జత పరుస్తూ నల్లగొండ టూ టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు వెంటనే విచారణ చేపట్టి గురువారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ వ్యక్తి వల్ల మోసానికి గురి అయితే వెంటనే పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని టూ టౌన్ ఎస్ఐ రాజశేఖర్ రెడ్డి తెలిపారు. నల్లగొండ పట్టణ ప్రజలంధరు ఇలాంటి నకిలీ వ్యక్తుల పట్ల, బ్యాంకు అధికారులమని చేసే ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, మోసాలకు గురి కావద్దని చెప్పారు.

నిరుద్యోగుల కోసం ఉచిత స్టడీ హాల్స్

నవతెలంగాణ-నకిరేకల్

నకరేకల్ వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత స్టడీ హాల్స్ ఏర్పాటు చేసినట్టు ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, కందగట్ల సందీప్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని వాసవి డిగ్రీ కళాశాలలో ఉచిత స్టడీ హాల్స్ ఏర్పాటు చేశామని, ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం 9299552066, 8142 556403 నెంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

చెరువుగట్టు రామలింగేశ్వరుని దర్శించుకున్న ప్రియదర్శిని మేడి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోని చెరువుగట్టులో గల శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం జరిగిన గ్రామోత్సవంలో బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రియదర్శిని మేడి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించి, సన్మానించి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో గద్దపాటి రమేష్, మునుగోటి సత్తయ్య, మేడి వాసుదేవ్, పాల మహేష్, మేడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు డెస్క్ బెంచీల బహూకరణ

నవతెలంగాణ-కట్టంగూర్

మండలంలోని ముత్యాలమ్మగూడెం ప్రాథమిక పాఠశాలకు గ్రామంలోని పలుపుల స్వప్నయాదవ్ రూ.75 వేల విలువైన 18 బెంచీలను గురువారం బహూకరించారు. వీటితో పాటు తరగతి గదులలో విద్యార్థులకు అవసరమైన ఆకర్షణీయమైన చిత్రాలను పెయింటింగ్‌గా వేయించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మేక నాగయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జిల్లా మల్లికార్జున్, సర్పంచ్ సుంకరబోయిన వెంకన్న, తాల రాఘవులు, సందాల హరేందర్, హనుమయ్య అంజనేయులు జగన్మోహన్ ఆచారి పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
శుక్రవారం 03 ఫిబ్రవరి 2023



సీసీరోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-పాలకవీడు

మండలంలోని రాఘవపురం గ్రామంలో సీసీరోడ్డు పనులకు, స్థానిక సర్పంచ్ చింత వెంకటమ్మ అధ్యక్షతన మండల ఎంపీపీ భూక్యా గోపాల్‌నాయక్ శంకుస్థాపన చేశారు.ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మంజూరైన ఈ పనులు, గ్రామ అభివృద్ధికి తోడ్పడుతున్నాయని తెలిపారు. నిర్మాణ దారులు నాణ్యతను పాటించి పనులు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు పల్లె సుధాకర్, సైదయ్య,మేరమ్మ, పీఏసీఎస్ డైరెక్టర్ అప్పిరెడ్డి, మూడు గోపాల్, నాయకులు బెల్లంకొండ నర్సింహారావు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



స్నేహితుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నూతనకల్

మండలకేంద్రానికి చెందిన సమ్మెటి ఉప్పలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.గురువారం 1999-2000 విద్యా సంవత్సరంలో మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన అతని స్నేహితులు కుటుంబసభ్యులను పరామర్శించారు.రూ. 32 వేలను ఆర్థికసాయంగా అందజేశారు.ఈ సందర్భంగా స్నేహితుడు, గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ చామకూరి శ్రీధర్ మాట్లాడుతూ చిన్న వయస్సులోనే స్నేహితుని కోల్పోవడం బాధా కరమన్నారు.ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి ముత్తయ్య, మహేశ్వరం మాణిక్యం, షాహినా, సుల్తానా, పొన్నంమురళి, పిట్టలసుధాకర్, అశోక్, రవి, ఈదయ్య, వీరయ్య పాల్గొన్నారు.



రూ.లక్ష రుణమాఫీని ఒకేసారి చేయాలని వినతి

నవతెలంగాన-మఠంపల్లి

రైతులకు రూ.లక్ష రుణమాఫీని ఒకేసారి చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ సాయిగౌడ్‌కు వినతిపత్రం అందజేశారు.అనంతరం ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో రుణమాఫీ బడ్జెట్ కేటాయించి రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో ఆ సంఘం జిల్లా నాయకులు భూక్యాపాండునాయక్, తెలంగాణ గిరిజనసంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ బాలునాయక్, వివిధసంఘాల నాయకులు పుదిలోసైదులు, కంటుకోటయ్య, పొడిశెట్టి రాము, బీ.సక్రు, బి.సోమ్లా, శ్రీను, రాము, సైదా ఉన్నారు.



కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-కోదాడరూరల్

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ సర్పంచ్ పారాసీతయ్య పేర్కొన్నారు.గురువారం పట్టణంలోని 31 వ వార్డులో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిధులు 5 లక్షల రూపాయలతో చేపడుతున్న సీసీరోడ్డు నిర్మాణపనులకు మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి శంకుస్థాపన చేసి మాట్లాడారు.కోదాడ ప్రాంతంలో ఏమైనా అభివృద్ధి జరిగిందంటే అది ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హయాంలో జరిగిందే తప్ప మరెవ్వరూ చేయలేదన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణనాయకులు పాలూరి సత్యనారాయణ, కౌన్సిలర్లు తిపిరిశెట్టి సుశీలరాజు, గుండెపునేని నాగేశ్వరరావు, పెండెం వెంకటేశ్వర్లు, తోటశ్రీను, బాల్‌రెడ్డి,యాకుబ్, ఆవులగోపి,వెంకట్రావు, బండ్ల దాసు, రవి, ఖాశీం, శోభన్, పొలిశెట్టి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.



ఆకుపాములలో వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-మునగాల

మండలపరిధిలోని ఆకుపాముల గ్రామ పంచాయితీ కార్యాలయంలో గురువారం పాలకవర్గం ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు.నాలుగేండ్లు పూర్తి చేసుకొని ఐదేండ్లలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ వేడుకలు జరుపుకుంటునట్టు పాలక వర్గ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ కేసగాని వెంకటేశ్వర్లుతో కేకును కట్ చేయించి పలువురు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆకుపాముల సింగిల్‌విండో చైర్మెన్ వల్లపురెడ్డి రామిరెడ్డి, సొసైటీ సీఈఓ పోలంపల్లి శ్రీనివాస్, ఉపసర్పంచ్ కురట్ల సైదులు, గ్రామ శాఖ సభ్యులు కేసాగని నాగేశ్వర్ రావు, పాలకవర్గ సభ్యులు పోలంపల్లి సుధాకర్, గుండు రుక్మయ్య, లిక్కి వీరయ్య, తాళ్ళపాకబాబు, కంచర్ల రమేష్‌రెడ్డి, విలేజ్ కార్యదర్శి నాగరాజు, మాజీ గ్రామ శాఖసభ్యులు కాసాని నారాయణ, రాజుల లక్ష్మయ్య, కాసాని రమేష్, పోలంపల్లి సతీష్, పోలంపల్లి వెంకన్న, గూటి నరేష్, పోలంపల్లి వీరబాబు, పాల్గొన్నారు.



అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో మండలఅభివృద్ధి

నవతెలంగాణ-చిలుకూరు

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలిసి ముందుకెళ్తే మండల అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య అన్నారు.గురువారం మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. మండల అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహాయసాకారాలు అందించాలని కోరారు.అనంతరం మండల వ్యవసాయఅధికారి శ్రీధర్ మాట్లాడుతుండగా ప్రజాప్రతినిధులు ఒక్కసారిగా రైతులకు యూరియా సరఫరాలో లావు యూరియా ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. ప్రతిసారి సన్నయూరియా రావడంతో రైతులు ఇబ్బందులు పడుతు న్నారన్నారు. సన్నయూరియా గడ్డలు కట్టడం దువ్వరావడం వంటి ఇబ్బందులు తలెత్తు తున్నాయన్నారు.ఇప్పటికైనా మండలంలో ఉన్న సొసైటీ సంఘాలలో లావుయూరియా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు .అనంతరం మండల పశువైద్యులు వీరారెడ్డి లేగ దూడల ప్రదర్శన పశువులకు మంచి వైద్యం అందిస్తున్నారని ప్రజాప్రతినిధులు చప్పట్ల ద్వారా హర్ష వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి కొంతమంది ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కాకపోవడంపై ఎంపీడీవో ఈదయ్య ఈసారి సమావేశానికైనా హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు,వైస్ఎంపీపీ జనపనేని జానకికృష్ణారావు, మండల కో ఆప్షన్‌సభ్యులు ఎస్‌కె జానిమియా పాల్గొన్నారు.



ఐలమ్మ శిలాఫలకం ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

మండలపరిధిలోని వెంపటి గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని చాటిన వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహానికి ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాపుజీ రజక సంఘం గ్రామ అధ్యక్షుడు ఐతరాజు అంజయ్య డిమాండ్ చేశారు.గురువారం శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు.అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి రజకసంఘం ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, దోపిడీ,పీడన నుంచి విముక్తి కోసం జరిగిన ఆనాటి సాయుధ రైతాంగ పోరాటంలో దొరల గడీలను గడగడ లాడించిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు.ఆమె ధైర్యసాహసాలు, ఆశలు, ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని గ్రామంలో ఏర్పాటు చేసుకున్న విగ్రహాన్ని ముందు ప్రతిష్ఠించిన శిలాఫలకాన్ని ధ్వంసం చేయడం సిగ్గుచేటని అన్నారు. జరిగిన సంఘటనపై విచారణ జరిపించి దోసులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో బోనగిరి లక్ష్మీనారాయణ, మడిపెద్ది ముత్తయ్య, రామ దుగుల కొమరయ్య, మడిపెద్ది బుచ్చిరాములు, వెంకన్న, రాములు, వీరస్వామి,తదితరులు పాల్గొన్నారు.



లోకదాలత్ విజయవంతానికి న్యాయవాదుల సహకారం అవసరం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

జాతీయ మెగా లోక్అదాలత్ విజయవంతనికి న్యాయవాదుల సహకారం ఎంతో అవసరమని సీనియర్ సివిల్ జడ్జి శ్యాంకుమార్,జూనియర్ సివిల్ జడ్జి మిత్ర అన్నారు.గురువారం కోర్టు ఆవరణలో 11వ లోక్అదాలత్ నిర్వహణ సమావేశంలో పాల్గొని మాట్లాడారు.రాజీ పడదగిన కేసులు,సివిల్, క్రిమినల్,ప్రామిసరీ నోట్లు, చెక్కుబోనస్ కేసులు, కుటుంబ తగాదాలు తదితర కేసులలో కక్షిదారులు రాజీపడవచ్చన్నారు.న్యాయవాదులు గురించి ప్రజలలో విస్తృత ప్రచారం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాలువ శ్రీనివాసరావు, రవికుమార్,చాలా కృష్ణయ్య,యాదగిరి, ప్రదీప్, శ్రీనునాయక్, జక్కుల వీరయ్య, జట్టుకొడ సత్యనారాయణ, నారాయణరెడ్డి, ఓట్ సిబ్బంది శ్యామ్‌కుమార్, సుశీల తదితరులు పాల్గొన్నారు.



ఆలయ అభివృద్ధి దాతకు సన్మానం

నవతెలంగాణ-నాగారం

మండలపరిధిలోని ఫణిగిరి గ్రామంలో ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధికి రూ.50 వేల నగదు ఇచ్చిన దాత పెండెం వేణు మంజుల దంపతులకు ఆలయ కమిటీ చైర్మెన్ ఆవుల సతీష్ గురువారం శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మెన్ సతీష్ మాట్లాడుతూ సీతారామచంద్రస్వామి ఆలయం వర్షపు నేటికీ కురుస్తున్న తరుణంలో 50 వేల రూపాయలతో ఆలయాన్ని స్లాబ్ వేయడం జరిగిందని పేర్కొన్నారు. పెండెం వేణు మంజుల దంపతులను పూర్తిగా తీసుకొని గ్రామంలో ఉన్న ఆలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని సూచించారు.ఆలయ అభివృద్ధికి సహకరించిన వేణు దంపతులకు తన అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, నాయకులు ఎర్ర యాదగిరి, శేఖర్‌రెడ్డి, కల్లెట్లపల్లి శ్రీనివాస్, జంపాల రాజు, తీగుళ్ల యాదగిరి పాల్గొన్నారు.



అనారోగ్యాన్ని నివారించడం ద్వారానే సమాజ అభివృద్ధి

- త్వరలోనే మెడికల్ కళాశాల భవనం ప్రారంభం
- ఆస్పత్రి నిర్మాణానికి రూ.116 కోట్లు నిధులు మంజూరు
- వైట్ కోట్ ఉత్సవంలో మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

సమాజంలో అనారోగ్యాన్ని నివారించడం ద్వారానే గణనీయమైన పురోభివృద్ధిని సాధించవచ్చని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.గురువారం స్థానిక మెడికల్ కాలేజీల నిర్వహించిన వైట్‌కోట్ ఉత్సవంలో వైద్య విద్యార్థులకు ఆయన వైట్‌కోట్స్ అందజేసి మాట్లాడారు.ఇదే సూత్రాన్ని నమ్మిన ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రవ్యాప్తంగా తెచ్చిన మెడికల్ కాలేజీలను తీసుకువచ్చారని తెలిపారు.ప్రభుత్వ వైద్యాన్ని ప్రజలకు చేరువ చేయడానికి ముఖ్యమంత్రి చేస్తున్న యజ్ఞంలో వైద్య విద్యార్థులంతా భాగస్వామ్యమై సీఎం కేసీఆర్ కలలను నిజం చేయాలన్నారు.వైట్ కోటు వైద్య వృత్తికి చిహ్నమన్నారు.విద్యార్థులు



అంతా వైద్య రంగంలోకి ప్రవేశించినందుకు గుర్తుగా వైట్ కోటు అందుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. వైట్ కోటు వంటి వేడుకలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో విద్య పట్ల గౌరవం, అంకిత భావం ఏర్పడతాయని పేర్కొన్నారు.ఒకప్పుడు వైద్యానికికి ఆమడ దూరంలో ఉన్న సూర్యాపేటను మెడికల్ హబ్‌గా చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ శారద విద్యార్థులకు వైట్‌కోట్స్ ధరింప చేసి అనంతరం ప్రతిజ్ఞ చేయించారు.తెలుపు వర్ణంతో మెరిసిపోయే కోట్స్ ధరించిన విద్యార్థులు కాలేజీలో సందడి చేశారు.నూతనంగా పీజీ విభాగంలో సీట్లు సాధించిన 8మంది విద్యార్థులకు మంత్రి స్వాగతం పలికారు.

త్వరలోనే మెడికల్ కళాశాల ప్రారంభం

ఆస్పత్రి భవనానికి రూ.116 కోట్లు విడుదల

ఇప్పటికే నిర్మాణం పూర్తి చేసుకున్న మెడికల్ కళాశాల భవనాన్ని త్వరలోనే పూర్తి చేస్తామని మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు.అదేవిధంగా ప్రభుత్వాస్పత్రి భవన నిర్మాణానికి రూ.116 కోట్లు విడుదల అయ్యాయని తెలిపారు.నర్సింగ్ కాలేజీని కూడా ప్రస్తుతం ఉన్న మెడికల్ కాలేజ్ ప్రాంగణంలో నిర్మించి మెడికల్‌హబ్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శారద, సూపరిడెంట్ మురళీధర్‌రెడ్డి, ఎస్పీ రాజేంద్రప్రసాద్, అడిషనల్ కలెక్టర్ పాటిల్ హేమంత్‌కేశవ్, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

దళితులకు ద్రోహం చేసిన కేంద్ర బడ్జెట్

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటగోపి

నవతెలంగాణ-సూర్యాపేట

సంక్షేమ పథకాలు ఎత్తివేయడం, ఉపాధి నిధుల భారీగా తగ్గిస్తూ జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించడంలో దళితులకు బీజేపీ ప్రభుత్వం కేంద్ర బడ్జెట్‌లో ద్రోహం చేసిందని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి విమర్శించారు.దళితులకు కేంద్రం బడ్జెట్‌లో చేసిన ద్రోహనికి నిరసనగా గురువారం స్థానిక నల్లాలబావి సెంటర్‌లో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో దళితులు 20శాతం ఉండగా కేంద్ర బీజేపీ సర్కార్ దళితులకు 16శాతం నిధులు మాత్రమే కేటాయించిందన్నారు.ఆ నిధులు కూడా సక్రమంగా ఖర్చు చేయడం లేదన్నారు. బడ్జెట్ పత్రాలలో దళితులకోసం అంకెలు పెంచుతున్నారని, అంకెల పెరుగుదలే కానీ ఆచరణలో నిధులు ఖర్చు చేయడం లేదన్నారు.గత బడ్జెట్‌లో ఉపాధి హామీచట్టానికి రూ.89400 కోట్లు కేటాయించగా ఈ బడ్జెట్‌లో రూ.60000కోట్ల కు తగ్గించి దళితులకు అన్యాయం చేసిందన్నారు.మొత్తం సంక్షేమ పథకాలను ఎత్తివేస్తున్న ప్రభుత్వం దళితుల ఆర్థిక అభివృద్ధికి ఏ విధంగా దోహదపడుతుందో చెప్పాలన్నారు.దళితుల విద్యాభివృద్ధికి ఒక రూపాయి కూడా పెంచలేదన్నారు.విద్యవైద్యం, ఉపాధి, ఇండ్ల స్థలాలు, ఇండ్లు ,తాగునీరు వంటి సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదన్నారు.2014 నుండి ఎనిమిదేండ్ల కాలంలో దళితులపై సామాజికంగా దాడులు, దౌర్జన్యాలు పెరుగుతుంటే ఈ 2023 బడ్జెట్‌లో ఆర్థిక అణిచివేతకు, వివక్షకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితుల అక్షరాస్యత కేవలం 58 శాతం మాత్రమే ఉందన్నారు.వారి విద్యపట్ల ప్రభుత్వానికి శ్రద్ధ లేదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు, జిల్లా సహాయ కార్యదర్శి పిండికి నాగమణి, టేకుల సుధాకర్, జిల్లా నాయకులు ఏసు,రవి తదితరులు పాల్గొన్నారు.



నూతనకల్‌లో...

ప్రజా వ్యతిరేక బడ్జెట్

నూతనకల్ :కేంద్ర ఆర్థిక మంత్రి పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేకమని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి అన్నారు.గురువారం మండలపరిధిలోని చిల్పకుంటలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రతులను దహనం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ బడ్జెట్ సంపన్నవర్గాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని విమర్శించారు. వ్యవసాయరంగానికి కోతలు విధించి ఉపాధిహామీ చట్టాన్ని తూట్లు పొడిచే విధంగా ఉందన్నారు.విద్య, వైద్య రంగాలకు తగినంత కేటాయించలేదని విమర్శించారు.రాష్ట్రానికి మంజూరు చేసిన రైల్వేలైన్‌కు నిధుల కేటాయింపు తగ్గిందన్నారు.కేంద్రం రాష్ట్రంపై కక్షపూరిత వైఖరితో వ్యవహరిస్తున్నట్టు బడ్జెట్‌లో స్పష్టమైనదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో బొజ్జ శ్రీను, కూసుసైదులు,సామవెంకట్‌రెడ్డి, సామసురేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి,పోలేపాకనగేష్, కట్ట సత్యనారాయణరెడ్డి, బాలగాని సోమయ్య ,సింగిరెడ్డి జనార్దన్‌రెడ్డి, జటంగి లింగయ్య, రేసు జనార్దన్, కూసుగోపాల్, భువనగిరి శ్రీకాంత్,జటంగి లింగయ్య, ఉప్పుల పరమేశ్ పాల్గొన్నారు.



సూర్యాపేటలో...



జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్లబండ్ల లాగుడు ప్రదర్శన

- ప్రారంభించిన ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడలో మొట్టమొదటిసారిగా లింగమంతుల స్వామి జాతర సందర్భంగా దేవాలయ కమిటీ వారు ఏర్పాటుచేసిన జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్లబండ్ల లాగుడు ప్రదర్శన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగమంతుల జాతర సందర్భంగా పట్టణంలో పండుగ వాతావరణం సంతరించు కుందన్నారు. జాతరలో ఎడ్లపందేలు నిర్వహించడం తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయమన్నారు.రైతుల్లో ఆనందోత్సావాలు,కోడెల పెంపకంలో ఆసక్తి పెంచేందుకు ఈ పోటీలు దోహదపడుతాయన్నారు.5,6వ తేదీల్లో జరిగే జాతరకు తరలి రావాలన్నారు.కాగా ఎడ్లపందేల్లో రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింత కవితరాధారెడ్డి, కౌన్సిలర్లు కోటమధు, పద్మజా, గుండెల సూరి,పట్టణ అధ్యక్షులు చందు నాగేశ్వర్‌రావు, యాదవ సంఘం నాయకులు ఉపేందర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



మామిడి రాములు మృతి బాధాకరం

నవతెలంగాణ-మునగాల

సీపీఐ(ఎం) కొక్కిరేణి గ్రామశాఖ సభ్యులు మామిడి రాములు అకాల మృతి బాధకరమని పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు.గురువారం ఆయన భౌతికాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం రాములు రోడ్డు ప్రమాదంలో మరణించడం బాధాకరమన్నారు.కొక్కిరేణి గ్రామంలో పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని కొనియాడారు.క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా గ్రామంలో అందరి మన్నలను పొంది గుర్తింపు తెచ్చుకున్నారని చెప్పారు. పార్టీ పట్ల అంకితభావంతో పనిచేసే గొప్పనాయకులన్నారు.అనంతరం జరిగిన అంతిమయాత్ర కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, కోదాడ పట్టణ కార్యదర్శి మిట్టగణుపుల ముత్యాలు, మేళ్ళచెర్వు మండల కార్యదర్శి వట్టెపు సైదులు, రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్‌కె.సైదా, శాఖ కార్యదర్శి నందిగామసైదులు, మాజీ సర్పంచ్ రావులపెంటవెంకన్న, ఉపసర్పంచ్ రావులపెంట బ్రహ్మం, పార్టీ మండల కమిటీ సభ్యులు రేఖ లింగయ్య,నాయకులు ములకలపల్లి సైదులు, ఇంటూరు హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

సబ్బండవర్ణాల అభ్యున్నతే సీఎం కేసీఆర్ లక్ష్యం

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలోని సబ్బండవర్ణాల అభ్యున్నతే సీఎం కేసీఆర్ లక్ష్యం అని,తెలంగాణలో ప్రతివర్గం, కులం బాగుపడాలన్నదే ఆయన సంకల్పమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతర సందర్భంగా గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన యాదవసోదరులకు సంప్రదాయ దుస్తులు, 150 భేరీలను మంత్రి పంపిణీ చేసి మాట్లాడారు.అన్ని సంస్కృతులు, సంప్రదాయాలకు గౌరవం లభించేది దేశంలో ఒక్కతెలంగాణ రాష్ట్రంలోనేనన్నారు.2014కు ముందు పెద్దగట్టును ఏ పాలకు లు పట్టించుకోలేదన్నారు.కేసీఆర్ సీఎం అయ్యాకే ఇప్పటివరకు రూ.15 కోట్లతో గట్టుపై శాశ్వత నిర్మాణాలు చేపట్టామన్నారు.సూర్యాపేటకు తలమానికంగా ఉన్న పెద్దగట్టుకు జాతర సందర్భంలోనే కాకుండా నిత్యంభక్తులు తాకిడి ఎక్కువైందన్నారు.వారి కోసమే శాశ్వత మంచి నీటి ట్యాంక్,గెస్ట్‌హౌజ్, పూజారి నివాసం, కోనేరునిర్మాణం, మహిళ కోసం గదుల వంటి నిర్మాణాలను చేపట్టామన్నారు.గత పాలకుల మాదిరిగానో, ఇతర రాజకీయ పార్టీల మాదిరిగానో మావి ఓట్ల రాజకీయాలు కాదన్నారు.ప్రజాసంక్షేమమే తమ ధ్యేయం అన్నారు.తెలంగాణలో సబ్బండ వర్ణాలకు జరుగుతున్న అభివృద్ధిని చూసే కేసీఆర్ పాలన కోసం దేశవ్యాప్తంగా ప్రజలుఎదురు చూస్తున్నారన్నారు.ఈకార్యక్రమంలో పెద్దగట్టుచైర్మెన్ కోడి సైదులుయాదవ్, డీసీఎంఎస్ చైర్మెన్ వట్టెజానయ్యయాదవ్, జిల్లా పరిషత్ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకట్‌నారాయణగౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ పుట్ట కిషోర్, బీఆర్ఎస్ రాష్ట కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు,పెన్‌పహాడ్ ఎంపీపీ నెమ్మాది భిక్షం, సూర్యాపేట ఎంపీపీ రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీలు జీడి భిక్షం, సంజీవనాయక్, అనిత అంజయ్య సింగిల్ విండో చైర్మెన్లు, మండల అధ్యక్షులు పాల్గొన్నారు.



అనారోగ్యంతో పారిశుధ్య కార్మికుని మృతి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలపరిధిలోని బొప్పారం గ్రామ పంచాయితీ పారిశుధ్య కార్మికుడు ఇందూరి లచ్చయ్య (60) అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందాడు.గురువారం లచ్చయ్య కుటుంబసభ్యులను ఎంపీడీఓ మల్సూర్‌నాయక్, ఎంపీఓ సంజీవ పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ గ్రామపంచాయితీ నుండి రావాల్సిన జీతం ,మరియు దహన సంస్కారాల కోసం రావాల్సిన డబ్బులు వెంటనే ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.మృతుని భార్యకు మండల సిబ్బంది యూనియన్ తరపున రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు.పరామర్శించిన వారిలో మండల గ్రామపంచాయితీ సిబ్బంది అధ్యక్షులు బండారు సైదులు, ప్రధానకార్యదర్శి బొడ్డు పీటర్,ఉపాధ్యక్షులు పిడమర్తి ప్రసాద్, జిల్లా గౌరవఅధ్యక్షులు కొచ్చెర్ల అశోక్ ఉన్నారు.



వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని వినతి

నవతెలంగాణ-పాలకవీడు

తమకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ మండలంలోని వర్కింగ్ జర్నలిస్టులు గురువారం తహసీల్దార్ శ్రీదేవికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడారు.బీఆర్ఎస్ ప్రభుత్వం సుదీర్ఘకాలంగా జర్నలిస్టులకు ఇస్తూ వస్తున్న హామీలను ఇప్పటికైనా ఆచరణలో పెట్టాలని కోరారు.స్వరాష్ట్రం కోసం తెలంగాణఉద్యమం ఉవ్వెత్తుగా సాగుతున్న సమయంలో, క్షేత్రస్థాయి గ్రామీణ, మండలాల్లో పాత్రికేయులు ఉద్యమలక్ష్యాలను ప్రజలకు చేరువ చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు కావస్తున్న, ప్రభుత్వ హామీలు మాటలకే పరిమితం కావడం బాధాకరమన్నారు.స్పందించిన తహసీల్దార్ పాత్రికేయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.వినతిపత్రం అందజేసిన వారిలో పాత్రికేయులు ప్రశాంత్, వీరభద్రం, ఎస్‌కె గౌస్, యుగంధర్, బుచ్చయ్య రమేష్, సైదులు తదితరులు ఉన్నారు.



పెద్దలకు అనుకూలమైన బడ్జెట్

నవతెలంగాణ-తుంగతుర్తి

నిన్న పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పెద్దవారికి అనుకూలంగా ప్రజలకు వ్యతిరేకంగా ఉన్నదని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ విమర్శించారు.శుక్రవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బీజేపీ దేశంలో అత్యధికంగా ఉన్న పేద,మధ్యతరగతి వర్గాన్ని కాకుండా కేవలం సంపన్న వర్గానికి మేలు చేసే విధంగా వ్యవహరించడం మంచిది కాదన్నారు.ఈ బడ్జెట్‌ను మేధావులు, ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలని కోరారు.

బీఆర్ఎస్ పార్టీలో పలువురి చేరిక

నవతెలంగాణ -వలిగొండరూరల్

మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన 25 మంది నాయకులు గురువారం భువనగిరి శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్లో చేరారు. ఈ కార్యక్రమంలో మత్స్యగిరి గుట్ట చైర్మెన్ ముద్దసాని కిరణ్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి,మండల రైతు బంధు సమితి కో ఆర్డినర్ పడమటి మమత నరేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ శంకరయ్య,మాజీ ఎంపీటీసీ శ్రీలత రమేష్,మండల పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎమ్మె లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ భృతి ఇవ్వాలని ధర్నా

నవతెలంగాణ- ఆలేరు రూరల్

సీఎం కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన నిరుద్యోగ భృతి ఇహామీని అమలు చేయాలని కోరుతూ యూత్కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట దర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ రామకృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కలకుంట లోకేష్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో యువతకు నిరుద్యోగ భృతి రూ.3 వేలా16 ఇస్తానన్న మాట ఏమైందని ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా కార్యదర్శి మకుసుదు, వైస్ ప్రెసిడెంట్ కాసుల భాస్కర్ ,ప్రధాన కార్యదర్శి నవీన్, యూత్ అధ్యక్షులు భీమ గాని సాయి, నాగరాజు, అనిల్ ,హరిబాబు, ప్రవీణ్, జావిద్ ,యాకూబ్ బాబా తదితరులు పాల్గొన్నారు.

స్నేహిత కార్యక్రమం అభినందనీయం



నవతెలంగాణ- భువనగిరిరూరల్

స్నేహిత కార్యక్రమం ద్వారా బాలల సంరక్షణ కోసం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎండీఓలు, ఐసిడిఎస్ సూపర్వైజర్లతో జరిగిన రెండవ విడుత స్నేహిత అవగాహనా కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. స్నేహిత మంచి కార్యక్రమమన్నారు. స్నేహిత ద్వారా బాలల సంరక్షణ పట్ల సామాజిక అవగాహన కలిగించడానికి చేపట్టిన కార్యక్రమాలను, స్నేహితను జిల్లాలో కొత్తగా ప్రారంభించిన కలెక్టర్ అభినందనీయులని అన్నారు. బాలల పట్ల సమాజంలో ఎన్నో రుగ్మతలు ఉన్నాయని, వాటిని అరికట్టేందుకు చట్టాలు వున్నాయని తెలియచేస్తూ అసలు రుగ్మతలే లేకుండా ముందస్తు నివారణకు గ్రామ స్థాయి, మండల స్థాయిలో ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, రిటైర్డ్ అధికారులతో బాలల పరిరక్షణ కమిటీల ద్వారా స్నేహిత అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జెడ్పీచైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి మాట్లాడుతూ స్నేహిత కార్యక్రమంలో ప్రజాపతినిధుల సహకారంతో క్షేత్ర స్థాయిలో ప్రతి ఒక్క గ్రామంలో బాలల పరిరక్షణ కమిటీల ద్వారా అవగాహనా సదస్సులు నిర్వహించాలన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ బాలల హక్కులను కాపాడడమే స్నేహిత కార్యక్రమ లక్ష్యమన్నారు. విద్య, వైద్యం, ఐసిడిఎస్, గామీణాభివృద్ధి, వ్యవసాయ శాఖల సమన్వయంతో అధికారులను మొత్తం 26 టీములుగా ఏర్పాటు చేసి గత జూలై, ఆగష్టు, సెప్టెంబర్ మాసాలలో ప్రతి బుధవారం మొదటి విడుత స్నేహిత కార్యక్రమంలో మొత్తం 17 మండలాలలో 271 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 43 వేల మంది విద్యార్థులకు అవగాహన కల్పించినట్టు తెలిపారు. స్నేహిత రెండవ విడుత అవగాహనీ కార్యక్రమాలు ఈ మాసంలో ప్రారంభమవుతుందన్నారు. ఇందు కోసం 17 మండలాలలో 42 టీముల ఏర్పాటుతో 251 ప్యాథమిక పాఠశాలల లోని 17,058 మంది ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి చదివే బాలలకు ఐదు అంశాలపై అవగాహన కల్పించనున్నట్టు తెలిపారు. అంతకుముందు స్నేహిత లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ బిక్కు నాయక్, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జెడ్పీ సీఈఓ సిహెచ్ కృష్ణారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, సీడీపీఓ శైలజ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ నాగలక్ష్మి, బాలల సంరక్షణ అధికారి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమాన్ని విస్మరించిన బడ్జెట్

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్

బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ప్రజాసంక్షేమాన్ని విస్మరించారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ విమర్శించారు. గురువారం చౌటుప్పల్ మండలకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆ పార్టీ మండల కార్యదర్శివర్గ సమావేశం రాగీరు కిష్టయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మౌలిక సదుపాయాల్లో పెట్టుబడి నేపథ్యంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన బడ్జెట్ అని విమర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లా వరప్రసాదిని అయిన మూసీ కాల్వ ప్రక్షాళనకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించలేదన్నారు. గ్యాస్ సబ్సిడీ తగ్గించారన్నారు. ఉపాధిహామీ చట్టం కింద నిధుల కేటాయింపు తగ్గించారన్నారు. చేసిన అప్పులకు చెల్లింపులకు అధిక నిధులు కేటాయించారని విమర్శించారు. ఇది పేద, మధ్యతరగతి ప్రజల బడ్జెట్ కాదని, అదాని, అంబానిలాంటి ధనవంతుల బడ్జెట్ అన్నారు. ఈ బడ్జెట్ అంకెలగారడిగానే ఉందన్నారు. సామాన్యులకు ఉపయోగపడే విధంగా కేంద్ర బడ్జెట్ లేదన్నారు. ప్రజలపై భారం మోపే విధంగా బడ్జెట్ ఉందని విమర్శించారు. దేశంలో కీలకంగా మారిన వ్యవసాయరంగానికి పెద్దపీట వేయకపోవడం శోచనీయమన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండలకార్యదర్శి గంగదేవి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, నాయకులు చీరిక సంజీవరెడ్డి, తడక మోహన్, బొజ్జ బాలయ్య పాల్గొన్నారు.



కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

వతెలంగాణ- ఆలేరు రూరల్

18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నవీన్ కుమార్ అన్నారు గురువారం మండలంలోని టంగుటూరు గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి నుండి ఈనెల 13 తేదీ వరకు గ్రామంలోనే ఉంటుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కట్ట సమరసింహారెడ్డి, ఎంపీటీసీ జూకంటి అనురాధ అనిల్ ,ఉప సర్పంచ్ నీల రామన్న ,డాక్టర్ పావని, సూపర్వైజర్ లక్ష్మి ,ఆప్తలటిక్ ఉమా, ఏఎన్ఎం అనుజ, ఆశ వర్కర్లు సునీత, సరిత ,లక్ష్మి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

లైసెన్సు రుసుం పాత విధానం కొనసాగించాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్



వృత్తి వ్యాపారుల లైసెన్సు రుసుమును పాత విధానాన్ని కొనసాగించాలని కోరుతూ గురువారం చౌటుప్పల్ వర్తకసంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్ వెన్రెడ్డి రాజు, ఇన్చార్జి కమిషనర్ భాస్కర్రెడ్డిలకు వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ వారు నూతన ట్రేడ్ లైసెన్స్ రుసుం విధానం తీసుకువచ్చి వ్యాపారస్తులపై అధిక భారం మోపడం సరైన విధానం కాదన్నారు. పాత విధానాన్ని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు వీసం చంద్రారెడ్డి, ప్రధానకార్యదర్శి కర్నాటి శ్యామ్ప్రసాద్, ఢిల్లీ శంకర్రెడ్డి, గోశిక రాజేందర్, పున్న సత్యనారాయణ, జిల్లా బిక్షం, మల్లేపల్లి సంజీవరెడ్డి, అయ్యాడపు ప్రతాప్రెడ్డి, కామిశెట్టి చంద్రశేఖర్, సుంచు రాజు, మంచికంటి రమేశ్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో కుంటుపడుతున్న అభివృద్ధి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

మున్సిపాలిటీలో అభివృద్ధి కుంటుపడిందని పట్టణ దళిత మోర్చా అధ్యక్షులు పస్తం ఆంజనేయులు అన్నారు. పట్టణంలో గురువారం బీజేపీ పార్టీ నాయకులతో పదో వార్డును సందర్శించి అడ్డదిడ్డంగా ఉన్న డ్రెయినేజీ వ్యవస్థను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత మేజర్ గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా మారింది తప్ప అభివృద్ధి జరిగిందేమిలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్ రెడ్డి నరసింహారెడ్డి, పత్తి రాములు, జహంగీర్, బందెల సుభాష్, తోట వెంకటయ్య, వడ్డేమాన్ కిషన్, పేరపు ఆనందు,అయిలి సందీప్, ఎస్సార్ హరికృష్ణ, జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

సరైన నిర్ణయం పైనే భవిష్యత్తు

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

గొప్ప నిర్ణయాలు తీసుకోవడం ద్వారా ఉజ్వలమైన భవిష్యత్తును నిర్మించుకోవచ్చునని వ్యక్తిత్వ వికాస నిపుణుడు జి.వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో సాయి ఓరల్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వ్యక్తిత్వ వికాస శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడారు. మనం అనుభవిస్తున్న జీవితం, గతంలో మనం తీసుకున్న నిర్ణయాల ఫలితమేనని, గొప్ప నిర్ణయాలు గొప్ప ఫలితాలనిస్తాయని వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రతిరోజు మనం తీసుకునే చిన్నచిన్న నిర్ణయాలే మన భవిష్యత్తుని రూపొందిస్తాయని చెప్పారు. సాయి ఓరల్ హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఏ.ఎస్ నారాయణ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు.

సింహ వాహనంపై ఊరేగిన నరసింహుడు

- రాత్రి ఘనంగా ఏదుర్కోలు

నవతెలంగాణ- యాదగిరిగుట్ట




యాదాద్రి అనుబంధ దేవాలయం పాతగుట్ట బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం లక్ష్మీనరసింహస్వామి సింహ వాహనంపై ఊరేగారు. అంతకుముందు ఆలయంలో పారాయణికులతో నిత్య ఆరాధనలు చేపట్టారు. సాయంత్రం నిత్య ఆరాధనల అనంతరం బ్రహ్మోత్సవాల్లో ప్రముఖ వేడుకైన స్వామివారి అమ్మవారి ఎదుర్కోలు మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనరసింహస్వామి అశ్వ వాహనంపై మేల తలాల మధ్య అంగరంగ వైభవంగా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఇన్చార్జి ఎం.రామకృష్ణారావు ఉప కార్య నిర్వహణ అధికారి దోర్బాల భాస్కర్ ,ఏఈఓ గజ్వేల్ రమేష్ బాబు ,సూపరిటెండెంట్లు సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ- చౌటుప్పల్ రూరల్

ఉచితంగా నిర్వహించే పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ వెటర్నరీ డాక్టర్ పృథ్వీ రాజ్ అన్నారు. మండలంలోని మందోళ్ళగూడెం గ్రామంలో దివిస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దివిస్ సిఎస్ఆర్ ఇన్చార్జ్ వల్లూరి వెంకటరాజు, సాయి కృష్ణ, వైద్య సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు హెల్త్ క్యాంప్



మండలంలోని దేవలమ్మ నాగారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో దివిస్ పరిశ్రమ యాజమాన్యం విద్యార్థులకు హెల్త్ క్యాంప్ నిర్వహించారు. పాఠశాలల్లోని 247మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దివిస్ పరిశ్రమ సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాధిక,పద్మ, డాక్టర్ శశిధర్, దివిస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు బడ్జెట్ పెంచాలని బడ్జెట్ ప్రతులు దహనం

నవతెలంగాణ - భువనగిరి



కేంద్ర ప్రభుత్వం పెట్టిన బడ్జెట్ను సవరించి వికలాంగులకు ఐదు శాతం నిధులు కేటాయించాలని, బడ్జెట్లో వికలాంగులకు నిధుల కేటాయింపులో నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఎన్పీఆర్డీ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడుతూ బడ్జెట్ కేటాయింపులో వికలాంగుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరించిందని అన్నారు. వికలాంగుల (హక్కుల) చట్టం అమలు పథకానికి గతేడాది బడ్జెట్ కంటే ఈ ఏడాది రూ.90 కోట్లు తగ్గించడం ద్వారా వికలాంగుల చట్టం అమలును నిర్వీర్యం చేయడానికి కుట్రలు చేస్తుందని తెలిపారు. పార్లమెంట్ ఆమోదించిన నేషనల్ ట్రస్ట్ , రిహాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వంటి చట్టాల అమలుకు నిధులు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ రంగంలో ఉద్యోగావకాశాలు తగ్గిపోతున్న కారణంగా ఉపాధి సంక్షోభాన్ని అధిగమించేందుకు ప్రయివేటు రంగంలో వికలాంగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రోత్సాహకాలు ప్రవేశపెట్టలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బొల్లేపల్లి. స్వామి, జిల్లా మహిళా విభాగం కన్వీనర్ కొత్త.లలిత, జిల్లా నాయకులు జోకు స్వామి, కటకమోజు అంజన్శ్రీ, కొండాపురం మనోహర ,లింగం నాయక్,అనసూయ, భూక్యా వెంకటేష్ పాల్గొన్నారు.

జర్నలిస్టుపై దాడి హేయమైన చర్య

నవతెలంగాణ-గుండాల



సమాజంలో జరుగతున్న వార్తలను సేకరించి ప్రభుత్వాలకు,ప్రజలకు మధ్య వారధిగా ఉండే జర్నలిస్టుపై దాడులు చేయడం హేయమైన చర్య అని గుండాల ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు పురుగుల మల్లేష్ అన్నారు.గురువారం గుండాల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మోత్కూరు నవతెలంగాణ రిపోర్టర్ అవిశెట్టి యాదగిరిపై మున్సిపల్ చైర్ పర్సన్ తీపిరెడ్డి సావిత్రి భర్త మేఘారెడ్డి అనుచరుల దాడిని ఖండిస్తూ చౌరస్తా వద్ద నల్ల్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం నిందితులను కఠినంగా శిక్షించాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు తమ స్వలాభం లేకుండా సమాజ శ్రేయస్సు కోసం అనునిత్యం పాటుపడే వారని అన్నారు.చాలి చాలని జీతాలతో కుటుంబం గడవని పరిస్థితుల్లో జర్నలిస్టులు సమాజం కోసం పనిచేస్తున్నారన్నారు. అటువంటి జర్నలిస్టులపై దాడులు హేయమైన చర్య అని యాదగిరి పై దాడి చేసిన వ్యక్తులను తక్షణమే అరెస్ట్ చేయాలని,జర్నలిస్టులకు రక్షణ కల్పించే విధంగా ప్రభుత్వం దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, మల్లారెడ్డి, దశరథ, సురేందర్, ఇర్ఫాన్, నరేష్, రాజు, యాదగిరి, స్వామి, నాగరాజు, మల్లేష్, ఉస్మాన్, రాజు, నరేష్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్లో చేరిక

నవతెలంగాణ- యాదగిరి గుట్ట

గుండాల మండలం అనంతరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వందమంది నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి గురువారం బిఆర్ఎస్ లో చేరారు.ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. బిఆర్ఎస్ లో చేరిన వారి లో ఆది భోజరాజు ,ఈ యాదగిరి ,ఆది కిషన్, నూనె ముందల వెంకటయ్య, ధనాకుల హనుమంతు ఉన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొంగు శ్రీశైలం ,నాయకులు చిన్నపరెడ్డి ,కే రవి ,ఎం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ -రాజాపేట

మండలంలోని దూది వెంకటాపురం గ్రామంలో ఎర్రోళ్ల ప్రశాంత్ , రఘునాథపురం గ్రామంలో కొమ్మురాజుల మహేష్ ఇటీవల మృతిచెందారు. వారి కుటుంబాలకు టీపీసీసీ ప్రధానకార్యదర్శి బీర్ల ఐలయ్య సహకారంతో 50 కేజీల చొప్పున బియ్యం పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ గౌడ్, స్థానిక ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, ఎర్రోళ్ల స్వరూప బాబు, బింగి రమేష్, బల్ల యాదేశ్, కటకం గణేష్, కిరణ్, బొంత కనకరాజు , చల్లూరు కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

6న మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిూస్ చలో హైదరాబాద్

- కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి

నవతెలంగాణ -భువనగిరిరూరల్



మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 6 న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు సీఐటీయూ జిల్లా కార్యదర్శి, మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిూస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి తెలిపారు. ఈ మేరకు మిషన్ భగీరథ ఎస్ఇ కృష్ణయ్య, ఇఇ డి. లక్ష్మన్, మెగా కంపని మేనేజర్ సత్యనారాయణలకు గురువారం వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం 26 వేలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 20 శాతం బోనస్, రక్షణ పరికరాలు, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. కార్మికులకు 8 గంటల పని అమలు చేయాలన్నారు. లైన్మెన్స్కు ట్రావెలింగ్ అలవెన్స్ ఇవ్వాలని, లేదంటే 15 కి.మీటర్లకు ఒక్కరిని లైన్మెన్ నియమించాలన్నారు. జీఓ నెం 60 లేదా 11ను అమలు చేయాలన్నారు. ప్రావిడెంట్ ఫండ్, ఇఎస్ఐ లను డిపార్ట్మెంట్ నేరుగా కార్మికుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు సిహెచ్ శ్రీను, వర్కింగ్ ప్రసిడెంట్ సిహెచ్ మల్లేశం, నాయకులు యు బాలరాజు, కుమారస్వామి, చంద్రమౌళి, మత్స్యగిరి, సంపత్ కుమార్, నాగరాజు, నవీన్, శ్రీకాంత్, ప్రసాద్, జంగయ్య ఉపేందర్, శ్రీను, ప్రశాంత్, రమేశ్, అశోక్, కరుణాకర్, మహేశ్, సురేశ్, వి జంగయ్య చంద్రయ్య, మైసయ్య, రాములు, రవి, సంతోష్, రాజు, సత్యానారాయణ, యాదగిరి, వెంకటేశ్ పాల్గొన్నారు.

అవకాశమిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

- కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి బీర్ల ఐలయ్య

నవతెలంగాణ -బొమ్మలరామరం



ప్రజాసేవ లక్ష్యంగా ముందుకు వెళుతున్న తనకు అధిష్టానం నియోజకవర్గంలో టికెట్ ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి బీర్ల ఐలయ్య అన్నారు. అధికారం ముఖ్యం కాదని ప్రజాసేవే ముఖ్యమని అధిష్టాన నియోజకవర్గంలో టికెట్ ఇస్తే సంతోషిస్తానని, ఒకవేళ ఇవ్వకపోయినా నేను ప్రజలతోనే ఉంటానని ప్రజలకు సేవ చేస్తూ ఉంటానని తెలిపారు. గురువారం మండలంలోని ఫకీర్ గూడం, మేడిపల్లి, మైలారం, కిందితండా, తిరుమలగిరి, మైసిరెడ్డిపల్లి, పెద్దపర్వతపురం, రంగపూర్,రామలింగపల్లి, తూముకుంట, మునిరాబాద్, మచాన్ పల్లి, మర్యాల గ్రామల్లో గడప గడపకు బీర్ల ఫౌండేషన్ సహకారంతో వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో ఉచితంగా వాటర్ క్యాన్లు మొదటిసారిగా బొమ్మలరామారం మండలంలో పంపిణీ చేయడం ఎంతో సంతోషకరమైనదన్నారు. ఆలేరు నియోజకవర్గం మొత్తం వాటర్ ఫిల్టర్ లను ఏర్పాటు చేయడంతో పాటు వాటర్ క్యాన్లను పంపిణీ చేయడానికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. మండలం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ఆరోపించారు. గ్రామంలో ఎక్కడ ఉన్నా సమస్యలు అక్కడే ఉన్నాయని, అవి పరిష్కారం కావాలంటే మళ్లీ కాంగ్రెస్ పార్టీ రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సర్పంచిని పరామర్శించిన బీర్ల

మండలంలోని ఫకీర్ గూడెం సర్పంచ్, మండల సర్పంచులు ఫోరం అధ్యక్షుడు మెడబోయిన గణేష్ ముదిరాజ్ ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో గురువారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి బీర్ల ఐలయ్య పరామర్శించాడు. అనంతరం ఆ గ్రామంలో వాటర్ క్యాన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు గ్రామస్తులు ,తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు మున్సిపల్ 10వ వార్డు చెందిన ముక్కిడి శ్రీను ఇటీవల మృతిచెందింది. రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి దంపతులు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపి బీఆర్ఎస్ వార్డ్ కమిటీ ద్వారా రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ కందుల శ్రీకాంత్, వార్డు అధ్యక్షులు కోనపురం నాగరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్, గూడెపు మాధవ్ , ముదిగొండ శ్రీకాంత్ , రమేష్, గణేష్, ఫయాజ్ ,జమాల్ ,భాను ,భాగ్య తదితరులు పాల్గొన్నారు.

మూడు నెలలుగా మున్సిపల్ సిబ్బందికి జీతాల్లేవ్..

- సంక్రాంతి పండక్కి జీతాలు ఇవ్వని వైనం
- ఇబ్బందులు పడుతున్న మున్సిపల్ సిబ్బంది
- 67 మంది సిబ్బందికి నెలకు రూ.10.59 లక్షలు చెల్లింపు

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మున్సిపాలిటీలో పని చేస్తున్న సిబ్బందికి మూడు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదు. నవంబర్, డిసెంబర్ నెలలతో పాటు జనవరి నెల కూడా ముగియడంతో మూడు నెలలుగా జీతాలు లేక సిబ్బంది తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. సంక్రాంతి పండక్కి కూడా జీతాలు వేయకపోవడంతో పండుగ పూట పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీలో పని చేస్తున్న కార్మికులంతా జీతాలపై ఆధారపడి బతికే కుటుంబాలే కావడంతో ఇల్లు గడవడానికి కిరాణం షాపుల్లో, తెలిసిన వారి వద్ద అప్పులు చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జనవరి నెలతో మూడు నెలల జీతాలు...

ప్రస్తుతం జనవరి నెల కూడా ముగియడంతో నవంబర్, డిసెంబర్ తో కలుపుకుని మూడు నెలల జీతంలో కనీసం రెండు నెలల జీతం వేసినా కొంత చేయి తిరిగేదని కార్మికులు వాపోతున్నారు. కార్మికులకు మున్సిపాలిటీలో చేసే పని తప్ప బయట వేరే పని చేసుకునే అవకాశం కూడా లేదు. ఉదయం 4 గంటలకు విధుల్లో చేరితే సాయంత్రం ఐదారింటికి కూడా ఇంటికి వెళ్లలేని పరిస్థితి. పూర్తిగా మున్సిపాలిటీ జీతంపైనే ఆధారపడటంతో ఇల్లు గడవడం కష్టంగా మారిందని, కిరాణ షాపుల్లో రెండు నెలలుగా బాకీ పెడుతుండటంతో ఉద్దెర కూడా ఇవ్వడం లేదంటున్నారు. మున్సిపల్ కేంద్రమైన మోత్కూరు, విలీన గ్రామాలు కొండగడప, బుజిలాపురం గ్రామాలను కలుపుకుని మొత్తం 67 మంది సిబ్బంది పని చేస్తున్నారు. అందులో 65 మంది సిబ్బందికి రూ.15600 చొప్పున, ఇద్దరు కంప్యూటర్ ఆపరేటర్లకు రూ.22750 చొప్పున వేతనాలు చెల్లిస్తున్నారు. నెలకు సిబ్బందికి రూ. 10 లక్షల 59500 చెల్లించాల్సి ఉంటుంది. మూడు నెలలకు రూ.31 లక్షల 78500 లక్షలు చెల్లించాల్సి ఉంది. జనవరి కూడా ముగిసినందున ఫిబ్రవరి మొదటి వారంలోనైనా కనీసం రెండు నెలల జీతాలైనా పడతాయా అని కార్మికులు ఎదురు చూస్తున్నారు.



అకౌంట్లను ఫ్రీజింగ్ లో పెట్టిన ప్రభుత్వం..

అప్పుడప్పుడు కొంత ఆలస్యమైనా సిబ్బందికి ప్రతినెలా పదో తేదీ వరకు జీతాలు చెల్లిస్తున్నారు. జీతాలను ఎక్కువగా ప్రతినెలా వచ్చే పట్టణ ప్రగతి నిధులు, సాధారణ నిధుల నుంచే చెల్లిస్తున్నారు. గతంలో పట్టణ ప్రగతి కింద రూ.10 లక్షల వరకు నిధులు రాగా ప్రస్తుతం ఆ నిధులను రూ.8 లక్షలకే కుదించారని చెబుతున్నారు. ఆస్తి పన్నులు, రెండేళ్లుగా పెండింగ్ ఉన్న నల్లా బిల్లులు కూడా ప్రస్తుతం సిబ్బంది ముమ్మరంగా వసూలు చేస్తున్నారు. నిధుల కొరత లేదని, ప్రభుత్వ ఆర్థికశాఖ అకౌంట్లను ఫ్రీజింగ్ లోపెట్టడంతోనే ఎలాంటి బిల్లులు పాస్ కావడం లేదని, రెండు, మూడు నెలలుగా ఇదే పరిస్థితినెలకొందంటున్నారు. నవంబర్, డిసెంబర్ నెలలకు సంబంధించిన జీతాల బిల్లులు చేసి చెక్కులను ఎస్టీవోలో జమ చేశామని మున్సిపల్ అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే రెండు నెలలుగా కిరాణ షాపుల్లో నిత్యావసర సరుకులకు ఉద్దెర పెడుతున్నామని, జీతాలు ఇంకా ఆలస్యమవుతుండటంతో అప్పు పుట్టే పరిస్థితి కూడా లేదని వాపోతున్నారు. జనవరి నెలకూడా ముగియడంతో నవంబర్, డిసెంబర్ నెలల జీతం ఇవ్వాలని సిబ్బంది కోరుతున్నారు.

రెండు నెలల జీతాల చెక్కులు ఎస్టీవోలో జమ చేశాం

* శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్, మోత్కూరు



సిబ్బంది నవంబర్, డిసెంబర్ నెలల జీతాల బిల్లులు చేసి చెక్కులను ఎస్టీవోలో జమ చేశాం. జీతాల చెల్లింపుకు నిధుల కొరత లేదు. ప్రభుత్వం అకౌంట్లను ఫ్రీజింగ్ చేయడంతో ఎలాంటి బిల్లులు పాస్ కావడం లేదు. ప్రభుత్వం అకౌంట్ల ఫ్రీజింగ్ తీసిన వెంటనే సిబ్బంది ఖాతాల్లో జీతాలు జమ అవుతాయి.

కార్మికులకు మోటార్ వెహికల్స్ ఇవ్వాలి

నవతెలంగాణ-మోతె

కార్మికులకు మోటారువెహికల్స్ ఇవ్వాలని ఆ సంఘం మండల అధ్యక్షులు ఒగ్గు సైదులు ప్రభుత్వం డిమాండ్ చేశారు. బుధవారం మండలకేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలోఆయన మాట్లాడుతూ మోటార్ వెహికల్ గతంలో మంత్రి మల్లారెడ్డి ఇచ్చిన హామీని నేటి వరకు వాగ్దానాలు నీటి మూటలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈనెల 7న మంత్రిని కలిసేందుకు కార్మికులు కదలిరావాలని కోరారు.ఈశ్రమ్‌కార్డులు, పెండింగ్‌లో ఉన్న లేబర్ కార్డులు ప్రభుత్వం పూర్తి చేయాలన్నారు.తుమ్మలపల్లి గ్రామానికి చెందిన మంద ఉపేందర్‌ను కార్యదర్శిగా ఎన్నుకున్నామన్నారు.ఈ సమావేశంలో గట్టు శ్రీనివాస్,కంకణాల అంజి,నార్ల రంగయ్య, వీరబాబు, రమేశ్, జాని, సైదులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి సహాయం

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలపరిధిలోని ముక్కుడుదేవులపల్లిలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన నారపాక దర్గమ్మ దశదిన కార్యక్రమానికి బీఆర్ఎస్ జిల్లా నాయకులు కోడి రవికుమార్ 50 కిలోల బియ్యం అందజేశారు.అదేవిధంగా ఉపసర్పంచ్ బయ్యా వెంకన్న 50కేజీ బియ్యం, ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, యువజన నాయకులు పాల్గొన్నారు.

ఉపాధికూలీలను మోసం చేసిన కేంద్ర బడ్జెట్

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

కేంద్రబడ్జెట్‌లో ఉపాధికూలీలను పూర్తిగా విస్మరించారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోసనబోయిన హుస్సేన్ విమర్శించారు.గురువారం మండలంలోని గోపాలపురంలో



నిర్వహించిన పార్టీ శాఖా సమావేశంలో ఆయన మాటా్డారు. కేంద్రం ఉద్దేశ పూర్వకంగా బడ్జెట్‌లో కోత విధించిందని మొత్తంగా ఉపాధిహామీ చట్టాన్ని ఎత్తేయడమే దాని అంతిమ లక్ష్యమన్నారు.దశాబ్దాలుగా పోరాటం చేసి సాధించుకున్న ఒకే ఒక చట్టాన్ని నీరుగారిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం రూ.29 వేల కోట్లు తగ్గించడం అత్యంత దారుణమన్నారు. ఇలా అయితే గ్రామీణ ప్రాంతాల్లో 100 రోజులు పని దినాలు ఎలా కలిపిస్తారని ప్రశ్నించారు.గతేడాది చేసిన పనులకే ఇప్పటికే బిల్లులు రాకుండా పేదలు ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల వ్యాప్తంగా ఆర్అండ్‌బీ రోడ్డు మరమ్మత్తులు త్వరగా పూర్తిగా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి సిద్దిల వెంకటయ్య, సీపీఐ(ఎం) నాయకులు చీకూరి తిరుపయ్య, మండల కమిటీ సభ్యులు చందాల భిక్షం, వీరమల్ల చిన్న సాయిలు, కాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పేద విద్యార్థుల అభ్యున్నతికి సహకరిస్తా

నవతెలంగాణ-మద్దిరాల

నిరుపేద విద్యార్థులకు సహకరిస్తానని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆదేశానుసారం రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి



సహకారంతో మండలపరిధిలోని రెడ్డిగూడెం గ్రామంలో చదువుల్లో క్రీడల్లో రాణించిన విద్యార్థులకు సహకరించి ప్రోత్సాహం అందిస్తామని కాంగ్రెస్ జిల్లా నాయకులు నాగెల్లి అరుణ్‌కుమార్ అన్నారు.గురువారం గ్రామ సర్పంచ్ బరపటి ఉపేందర్‌తో కలిసి మాటా్డుతూ నిరుపేద విద్యార్థులు ఉన్నత చదువులు చదివి క్రీడల్లో గెలుపొంది ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు.వారికి మా తరపున ఎల్లప్పుడూ సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వెన్నమల్ల వెంకటేశ్వర్లు,నాగెల్లి శ్రీనివాస్, నల్లని సందీప్, దగ్గులయాకయ్య, అరుణ్ పాల్గొన్నారు.

ఉపాధికూలీల నోట్లో మట్టికొట్టిన కేంద్ర ప్రభుత్వం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఎంతో ఆర్భాటంగా ప్రకటించిన కేంద్రబడ్జెట్‌లో ఉపాధి హామీ చట్టానికి నిధులు గతం కంటే తగ్గించి కేవలం రూ.60 వేల కోట్ల కేటాయించి ఉపాధి కూలీల నోట్లో కేంద్ర బీజేపీ ప్రభుత్వం మట్టి కొట్టిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెల్లి సైదులు విమర్శించారు.గురువారం మండల



పరిధిలోని దుపహాడ్ గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీకి గత బడ్జెట్ లో రూ. 89 వేల కోట్ల రూపాయలను కేటాయించిన మోడీ ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో కేవలం 60 వేలకోట్ల రూపాయలను మాత్రమే కేటాయించిందన్నారు.40శాతం పైగా నిధులను తగ్గించడం అంటే గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా పనిని కల్పించే బాధ్యత నుంచి తప్పుకోవడమేనన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీను, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గుంజ వెంకటేశ్వర్లు, నాయకులు రణపంగ బుచ్చిరాములు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన పెద్దగట్టు మాజీ చైర్మెన్

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పెద్దగట్టుకు అభివృద్ధికి చేస్తున్న కృషికి ఆకర్షితుడైన పెదగట్టు మాజీ చైర్మెన్ మద్ది శ్రీనివాస్‌యాదవ్ కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పారు.గురువారం మంత్రి జగదీశ్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా మద్ది శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడారు.గతపాలకులు ఎవరూ పెద్దగట్టు అభివృద్ధి గురించి పట్టించుకోలేదన్నారు.మంత్రి జగదీశ్‌రెడ్డి హయాంలో పెదగట్టు అభివృద్ధి చెందిందన్నారు.దీంతో తాను కాంగ్రెస్‌ను వీడానని చెప్పారు.కాంగ్రెస్, బీజేపీలతో నియోజకవర్గానికి ఒరిగిందేమీ లేదన్నారు.ఇప్పటికైనా వివిధ పార్టీల నాయకులు ఆత్మ విమర్శ చేసుకుని బీఆర్ఎస్‌లో చేరాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దగట్టు చైర్మెన్ కోడిసైదులుయాదవ్, డీసీఎంఎస్ చైర్మెన్ వట్టెజానయ్యయాదవ్, జిల్లా పరిషత్ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ పుట్ట కిశోర్, జిల్లా గ్రంధాలయ చైర్మెన్



నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ రాష్ట కార్యదర్శి వై.వీ,పెన్‌పహాడ్ ఎంపీపీ నెమ్మాదిభిక్షం, సూర్యాపేట ఎంపీపీ రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీలు జీడిభిక్షం, సంజీవనాయక్, అనిత అంజయ్య తదితరులు పాల్గొన్నారు.




జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు సూర్యాపేట విద్యార్థులు

● క్రీడా దుస్తులు అందజేసిన మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

బీహార్ రాజదాని పాట్నా లో జరుగనున్న జాతీయ ఇంటర్ డిస్ట్రిక్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొనడానికి వెళ్తున్న జిల్లా జట్టును రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అభినందించారు.గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో క్రీడాదుస్తులను పంపిణీ చేసిన మంత్రి ముందస్తు శుభాకాంక్షలు తెలపడంతో పాటు 15 మంది విద్యార్థులకు ప్రయాణఖర్చులు అందజేశారు. క్రీడలు, క్రీడాకారుల పట్ల తనకు ఉన్న మక్కువ ను మంత్రి తెలియజేశారు.అథ్లెటిక్స్‌లో మంచి నైపుణ్యం ప్రదర్శించి జిల్లాకు తమ గ్రామాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని మంత్రి ఆకాంక్షించారు.



వరి సాగులో రైతులు అధిక దిగుబడి సాధించాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

రైతులు వరిసాగులో మెళకువలు తెలుసుకొని అధిక దిగుబడి సాధించాలని ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు.గురువారం మండలకేంద్రంలో కోర్‌కార్బన్ ఎక్స్‌ల్యూషన్స్ ప్రయివేట్ లిమిటెడ్ హైదరాబాద్, స్వామి వివేకానంద గ్రామీణ అభివృద్ధి సంస్థ నల్లగొండ వారి నేతృత్వంలో రైతులకు తడి,పొడి పద్ధతిలో వరిసాగుపై నిర్వహించిన అవగాహనా సదస్సునుద్దేశించి ఆయన మాట్లాడారు.మండలంలోని వరి పంట సాగు చేసే రైతులందరూ తడి,పొడి విధానంలో సాగు చేస్తే వరి పంట అధిక దిగుబడి రావడంతో పాటు ఎరువుల ఖర్చు తగ్గుతుందన్నారు.రైతులు అధిక దిగుబడి సాధించేందుకు చేయాల్సిన పనులపై రైతులకు అవగాహన కల్పించారు.వరి నాటు వేసిన రెండు వారాల తర్వాత ఈ తడి- పొడి పద్ధతి అవలంబించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చెరుకు సుజనా పరమేష్ మేనేజర్ జాసన్ అలీ, నియోజకవర్గ ఇన్‌చార్జి యాకుబ్‌నాయక్, ఓరుగంటి సత్యనారాయణ, మండల ఇన్‌చార్జిలు గుండగాని సూర్యప్రకాష్, భాషబోయిన వెంకన్న, రైతులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తా

నవతెలంగాణ-కోదాడరూరల్

పేద మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తానని బీఆర్ఎస్‌కేవీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నయీమ్ పేర్కొన్నారు.బుధవారం పట్టణంలోని స్థానిక 27వ వార్డులో బీఆర్ఎస్ కార్యకర్త రేష్మ వివాహం సందర్భంగా కానుకగా రూ.10 వేల ఆర్థికసాయం అందజేసి మాట్లాడారు.పేద ముస్లిం మైనార్టీ కుటుంబాలకు అండగా ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ 27వ వార్డు నాయకురాలు రజియా, వార్డు ఉపాధ్యక్షులు జానీబాయి, అబ్బు పాల్గొన్నారు.

కంటివెలుగు క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పాలకవీడు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న, కంటి వెలుగు క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ భోగాల వీరారెడ్డి, వైస్‌ఎంపీపీ పిన్నెల్లి ఉపేందర్ కోరారు.గురువారం మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ బొత్తలపాలెంలో ప్రభుత్వ కంటి వైద్యులు రామప్రసాద్‌తో కలిసి క్యాంపును వార ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అందే వెంకటయ్య, కార్యదర్శి బాబు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఆప్తాలమిస్ట్ ప్రణతి, సూపర్‌వైజరు జయమ్మ రాంబాయి, నాగేంద్ర, ఆశావర్కర్లు జ్యోతి, సుకన్య, వార్డు మెంబర్లు ఆర్లపుడి వీరభద్రం, సన్నిధి చిన్న మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి ఘటించిన మున్సిపల్ సిబ్బంది

నవతెలంగాణ-సూర్యాపేట



మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, దేవేందర్‌జీ ల తల్లి హైమావతమ్మ ఫొటోపై మున్సిపల్ సిబ్బంది పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.పులివెందుల నియోజకవర్గం గండికొవ్వూరులో గురువారం జరిగిన పెద్దకర్మలో వారు పాల్గొని నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ షేక్‌భాషా, మాజీ కౌన్సిలర్ గండూరి రమేష్, మున్సిపల్ డీఈ సత్యారావు, టీపీఎస్ ప్రసాద్, మెప్మా పీడీ రమేశ్‌నాయక్, ఆర్ఐ శివరాంరెడ్డి,సారగండ్ల శ్రీనివాస్, ఎస్ఎస్ఆర్.ప్రసాద్,కోదాడ,సూర్యాపేట మున్సిపల్ ఉద్యోగులు,కాంట్రాక్టర్లు బత్తుల సురేష్,సందీప్ పాల్గొన్నారు.

సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలి

చివ్వెంల : సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి15 రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని సేవాలాల్ సేన ఇన్‌చార్జి బానోత్ తరుణ్‌నాయక్ ప్రభుత్వాన్ని గురువారం ఒక ప్రకటనలో కోరారు.రాష్ట్రవ్యాప్తంగా గిరిజనులు సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా జరుపుకోవాలని కోరారు.

ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు ఎల్లవేళలా సాకారం అందిస్తాం

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రతిభ కలిగి పేదరికంలో ఉన్న విద్యార్థులకు సర్వేజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉన్నత చదువులకు సహకారం అందిస్తామని ఆ ఫౌండేషన్ చైర్మెన్ బండారు కవితారెడ్డి పేర్కొన్నారు.గురువారం పట్టణంలోని స్థానిక బాలుర హైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డితో కలిసి డిజిటల్ పాఠ్య పుస్తకాలను ఉచితంగా అందజేసి మాట్లాడారు.పేదవిద్యార్థులను ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉన్నత చదువులు చదివిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు లింగయ్య, ఫౌండేషన్ సభ్యులు ప్రసాద్‌రావు,ఎంఎల్ఎన్.రెడ్డి,జాఫర్ పాల్గొన్నారు.

కార్పొరేట్ సంస్థలకు బీజేపీ ప్రభుత్వం దాసోహం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ తీరును పరిశీలిస్తే కార్పొరేట్ సంస్థలకు బీజేపీ ప్రభుత్వం దాసోహంగా మారిందని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గన్న చంద్రశేఖర్ అన్నారు.గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బడ్జెట్‌లో పేద బడుగు,బలహీన వర్గాల సంక్షేమానికి వారి అభివృద్ధికి నిధుల కేటాయింపు ఏమాత్రం ఆశాజనకంగా లేదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎల్లావులరాములు, జిల్లా కమిటీ సభ్యులు కంబాల శ్రీనివాస్, పోకల వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, జక్కుల రమేష్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గణపవరం రోడ్డుకు మరమ్మతులు

నవతెలంగాణ-మునగాల

మండలపరిధిలోని గణపవరం బ్రిడ్జికి ఆర్అండ్‌బీ అధికారులు మరమ్మతులు చేపట్టాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చందాచంద్రయ్య గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.బ్రిడ్జిపై ఇనుపసువ్వలు తేలి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.గత నెల 21 జరిగిన సర్వసభ్య సమావేశంలో అధికారుల దృష్టికి తెచ్చినట్టు చెప్పారు.స్పందించిన ఆర్అండ్ బీ డీఈ, ఏఈ రహదారిపై మొరం తోలించామన్నారు.కీతవారిగూడెం నుంచి మునగాల వరకు కూడా రోడ్డు నిర్మాణపనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.



కిందిస్థాయి నుండే పైస్థాయికి..

నవతెలంగాణ-పెన్‌పహాడ్

చిన్న వ్యాపారాలతో కింది స్థాయి నుండే పై స్థాయి వరకు అభివృద్ధి చెందాలని జెడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య అన్నారు.గురువారం మండలపరిధిలోని అనంతారం క్రాస్ రోడ్డు వద్ద వైనతేయా రెస్టారెంట్ ముందు అనంతారం గ్రామానికి చెందిన మామిడి జానయ్య ఏర్పాటు చేసిన టీ స్టాల్, పాన్‌షాప్‌లను ఆమె రిబెన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలు పాటించి స్వచ్ఛమైన పాలతో, రుచికరమైన టీ అందించి ప్రజల మన్ననలు పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, రైతుసమన్వయ సమితి మండల అధ్యక్షులు పొదిల నాగార్జున, కట్లనాగార్జున, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు దంతాల వెంకటేశ్వర్లు, గొర్ల అంజయ్య, పొంతటి మల్లారెడ్డి, సామసత్తిరెడ్డి, షేక్‌షఫీ తదితరులు పాల్గొన్నారు.

'కంటివెలుగు'తో ప్రజల జీవితాల్లో వెలుగులు

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు-2 కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్ అన్నారు.గురువారం మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య, సర్పంచ్ చందావెంకన్న, ఎంపీటీసీ కేతిరెడ్డి లతా విజయకుమార్‌రెడ్డి, మండల వైద్యాధికారి నాగునాయక్, హెచ్‌ఈఓ సముద్రాలసూరి, హెల్త్ అసిస్టెంట్లు గాజులసోమయ్య, యాదగిరి, చారి, ఉపసర్పంచ్ హరిబాబు, పంచాయతీ కార్యదర్శి నజీర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దళిత,గిరిజన చట్టాల అవగాహన కోసం డైరీ

నవతెలంగాణ-సూర్యాపేట

దళిత గిరిజన చట్టాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగహన కలిపించడం కోసం డైరీని ముద్రించడం శుభపరిణా మమని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో ముద్రించిన 2023 డైరీని గురువారం స్థానిక క్యాంప్ ఆఫీస్‌లో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో కలిసి ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. దళితుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ



పథకాలను ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెన్‌పహాడ్ ఎంపీపీ నెమ్మాది భిక్షం, సూర్యాపేట జెడ్పీటీసీ జీడిభిక్షం, కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మర్రి నాగేశ్వరరావు,కోటగోపి, జిల్లా ఉపాధ్యక్షులు టేకులసుధాకర్, సహాయ కార్యదర్శులు పిండిగ నాగమణి, దేవరకొండ యాదగిరి, జిల్లా నాయకులు ఏసు,రవి తదితరులు పాల్గొన్నారు.

నేడు సిరిపురం గ్రామానికి శారధా పీఠాధిపతులు రాక

రామన్నపేట : ఈనెల 3న మండలంలోని సిరిపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి, శ్రీ గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, ఆంజనేయ, ధ్వజస్తంభం, నవగ్రహ, కాలభైరవ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి శ్రీ విశాఖ శారధా పీఠాధిపతులు శ్రీ స్వరుపనందేంద్ర సరస్వతీ స్వామి రానున్నారని ఆలయ కమిటీ చైర్మెన్ ఏళ్ల నాగమణి బుచ్చిరెడ్డి తెలిపారు. గురువారం గ్రామంలోని దేవాలయ ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ శ్రీ స్వరుపనందేంద్ర సరస్వతీ స్వామి చేతుల మీదుగా దేవతామూర్తుల విగ్రహాలను ప్రతిష్ఠించనున్నట్లు తెలిపారు. గ్రామ, మండలంలోని భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని ఆమె కోరారు.

మన ఊరు- మన బడిపై సమీక్షా సమావేశం

- పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి
- అదనపు కలెక్టర్ దీపక్ తివారి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మన ఊరు మన బడి కార్యక్రమంలో పెండింగ్ ఉన్న పనులు త్వరతిగతిన పూర్తి చేయాలని జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ కోరారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మన ఊరు మన బడి పనుల పురోగతిని మున్సిపల్ కమిషనర్లు, మండల అభివృద్ధి అధికారులతో ఆయన సమీక్షించారు. ఈనెల 10 లోగా అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో పెయింటింగ్ పనులు, కాంపౌండ్ వాల్స్, టాయిలెట్స్, కిచెన్ షేడ్ , సుందరీకరణ, ఇతర పనులు త్వరగా పూర్తి చేసి ప్రారంభించుకునేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమీక్షలో జెడ్పీ సీఈఓ కృష్ణా రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా అధికారులు, ఎంపిడిఓ లు, విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి ఆండాలు, తదితరులు పాల్గొన్నారు.



మరోసారి బ్యాటరీ దొంగతనం

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

ఇంటి ముందు నిలిపి ఉన్న ట్రాక్టర్ బ్యాటరీ దొంగలించిన సంఘటన గురువారం మండలంలోని జనగాం గ్రామంలో జరిగింది. గతేడాది ఇదే గ్రామానికి చెందిన గజవెల్లి భాస్కర్,కొండరెడ్డి సాలయ్య, వరికుప్పల వెంకటేశం,ఎస్ కె జహరుద్దీన్, ట్రాక్టర్ల మంచి బ్యాటరీలు దొంగలు ఎత్తుకెళ్లారు.అదే రోజు కొత్తగూడెం గ్రామంలో బాలగోని మల్లేష్ లారీలకు చెందిన రెండు బ్యాటరీలు,దేవి రెడ్డి గూడెం గ్రామానికి చెందిన కేసాని వెంకటేశం లారీ బ్యాటరీ, వావిళ్ళపల్లి గ్రామానికి చెందిన వంగూరు శేఖర్ లారీలో నుంచి బ్యాటరీ తోపాటు నారాయణపురం గ్రామంలో మరికొంతమంది చెందిన వాహనాల బ్యాటరీలు దొంగ నెత్తికెళ్ళారు.బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు దొంగల ఆచూకీ కనుక్కోలేదనీ తెలుస్తుంది.తాజాగా జనగాం గ్రామంలో గడ్డం పరమేష్ కు చెందిన ట్రాక్టర్ బ్యాటరీ దొంగలు ఎత్తుకెళ్లడంతో రాత్రిపూట కాపలా కాయాల్సి వస్తుందని వాహనం దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పిల్లలను మైనార్టీ గురుకులాల్లో చేర్పించండి

నవతెలంగాణ-రాజాపేట

ముస్లిం బాల బాలికల ఉజ్వల భవిష్యత్తు కోసం కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తున్న తెలంగాణ మైనార్టీ గురుకులాలలో చేర్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా మైనార్టీ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు మొహమ్మద్ షానూర్ కోరారు. గురువారం మండల కేంద్రంలో గురువారం మైనార్టీ తల్లిదండ్రుల కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ గురుకుల పాఠశాలలో కల్పిస్తున్న వసతులు,విద్యా విధానం, సౌకర్యాలు సంబంధించినటువంటి గురించి వివరించారు.ఈ సందర్భంగా షానూర్ మాట్లాడుతూ మైనార్టీ గురుకులాల్లో పేద ముస్లింలకు కార్పొరేట్ స్థాయిలో ఆధునిక హంగుల వసతులతో కూడిన సౌకర్యాలను కల్పిస్తూ ,ప్రతి సంవత్సరం ఒక విద్యార్థికి సుమారు రూ.1.20 లక్షలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనార్టీ సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్‌యూసుఫ్,మహమ్మద్‌జానీ,మహమ్మద్‌మెహబూబ్ పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీని కలిసిన ఎంపీ రవిచంద్ర

నవతెలంగాణ-భువనగిరి రూరల్

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయ్యారు. పార్లమెంట్ ఆవరణలో గురు వారం ఆయన గడ్కరీని కలిసి తమ తెలంగాణ రాష్ట్రం గుండా వెడుతున్న జాతీయ రహదారులపై నెలకొన్న సమస్యలను వివరించి, వాటిని వెంటనే



పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు.ఎంపీ తన దృష్టికి తెచ్చిన అంశాల పట్ల మంత్రి గడ్కరీ సానుకూలంగా స్పందించి, వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

భువనగిరిరూరల్ : మండలంలోని బి ఎన్ తిమ్మాపురం గ్రామానికి చెందిన తుపాకుల రాజయ్య తాటి చెట్టు మీద నుంచి పడ్డాడు. ఆయన సిఎం రిలీఫ్ ఫండ్‌కు మంజూరైన రూ.60వేల చెక్కును గురువారం బాధిత కుటుంబానికి జెడ్పీచైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ మాజీ చైర్మెన్ ఎడ్ల సత్తిరెడ్డి,ఎంపీటీసీ ఉడుత శారద ఆంజనేయులు యాదవ్, ఉప సర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి, వార్డు మెంబర్ నకిరేకంటి బాలయ్య పాల్గొన్నారు.

ఘనంగా ఉమామహేశ్వర కల్యాణోత్సవం

బొమ్మలరామారం :మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలో ఉమామహేశ్వర ఆలయంలో గురువారం స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించారు.ఎమ్మెల్యే సునీత మహేందర్‌రెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి సింగిల్విండో చైర్మెన్ బాల నరసయ్య, మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, మైపాల్‌రెడ్డి, సర్పంచ్ బట్కీరు బీరప్ప, కండోజుఆంజనేయులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-మోతె

బీఆర్ఎస్ తోనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని మామిళ్ల గూడెం రామదాసు ఫంక్షన్‌హాల్‌లో మండల అధ్యక్షులు శీలం సైదులు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.మాజీ ఎంపీపీ ఆరే లింగారెడ్డితో పాటు కొంతమంది కాంగ్రెస్‌ను వీడి



బీఆర్ఎస్‌లో చేరారు.వారికి మంత్రితో పాటు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు.దేశ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి బీఆర్ఎస్ ఉద్భవించిందన్నారు. దేశ ప్రజల ఆకాంక్షలకు ఆమోదయోగ్యంగా పరిపాలన చేయడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు.దేశంలో రాజకీయ ప్రలోభాలు లేని రాష్ట్రమంటే తెలంగాణయేనన్నారు.ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

పోడు భూముదారులకు అన్యాయం

- మండలంలో 46 మందికే పట్టాలు రావడం ఏంటి?
- ప్రభుత్వవైఫల్యంపై మండిపడిన జెడ్పీటీసీ

నవతెలంగాణ-పాలకవీడు

మండలంలోని గిరిజన రైతాంగానికి ప్రభుత్వం మొండిచేయి చూపించిందని జెడ్పీటీసీ బుజ్జి మోతిలాల్ గురువారం ఆవేదన వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పడిన పాలకీడు మండలంలో



అత్యధిక గిరిజన తండాలు, జనాభా ఉన్న తమ సామాజిక వర్గాన్ని, బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం ఓటు బ్యాంక్ గానే చూస్తుందని విమర్శించారు.అనాదిగా అటవీ భూములను సాగు చేసుకుంటున్న గిరిజనులకు హక్కు పత్రాలు కల్పిస్తామన్న ప్రభుత్వం ఆచరణలో విఫలమైందన్నారు.దీనికి నిదర్శనం మండలంలోని తొమ్మిది గిరిజన గ్రామ పంచాయతీల నుండి రెవెన్యూ అధికారులకు 2506 మంది రైతులు, పోడుభూములకు హక్కు పత్రాలు ఇప్పించాల్సిందిగా దరఖాస్తు చేసుకుంటే, అధికారుల సర్వేలో 1331 మంది అర్హత పొందారన్నారు.రాష్ట్ర సర్కారు మాత్రం కేవలం 46 మందికి హక్కు పత్రాలు ఇస్తామనటమేంటని ప్రశ్నించారు.సూర్యాపేట జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన డీఎల్పీ సమావేశంలో, ఈ సమాచారాన్ని విని ఆశ్చర్యానికి గురయ్యామని తెలిపారు.తాము ప్రాతినిధ్యం వహిస్తున్న పాలకీడు మండలంలో అనేక గిరిజన, నిరుపేద కుటుంబాలు, ప్రభుత్వం అందించబోయే హక్కు పత్రాల కోసం ఆశగా ఎదురు చూస్తున్నారని, వారి ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లిందని మండిపడ్డారు.హుజూర్‌నగర్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, ప్రభుత్వంలోని గిరిజన మంత్రులు తమ ప్రాంతంలో ఎస్టీలకు ఇచ్చిన హామీ మేరకు చొరవ తీసుకొని గిరిజన బిడ్డలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

సేవా ట్రస్ట్‌కు స్థలం విరాళం ఇచ్చిన కృపాకర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలకేంద్రంలో పూర్వ విద్యార్థుల సేవా ట్రస్ట్ భవనం కోసం బీఆర్ఎస్ జిల్లా నాయకులు మూడుగుంటల స్థలాన్ని గురువారం విరాళంగా ఇచ్చారు. సేవా ట్రస్ట్ భవనం కోసం సుమారు రూ.10లక్షలు విలువ చేసే స్థలాన్ని ఉచితంగా ఇచ్చి గురువారం ట్రస్ట్ కోసం చేసిన పత్రాలు ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రంగారెడ్డికి అందజేశారు.గతంలోనూ పశువుల



హాస్పిటల్ కోసం, వాటర్‌ప్లాంటకు ఉచితంగా స్థలాలను ఇచ్చిన కృపాకర్‌రెడ్డికి ట్రస్ట్ తరపున డాక్టర్ రంగారెడ్డి అభినందనలు తెలిపారు.దీంతో డాక్టర్ రంగారెడ్డి కాకి సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పుప్పాల మల్లయ్య,పోరెండ్ల సత్యం, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలి

నవతెలంగాణ-చింతపల్లి



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల పనిచేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం అన్నారు. గురువారం చింతపల్లి మండలంలోని తీదేడు(వెంకటంపేట)గ్రామంలో అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం ఆధ్వర్యంలో తీదేడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులుగా శివర్ల శంకర్ యాదవ్, ఉపాధ్యక్షులుగా గంటేల శ్రీనివాస్, రాశికా శంకర్ ముదిరాజ్, ప్రధానకార్యదర్శి సందే బిక్షం, కోశాధికారిగా తిరుమని రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తీదేడు గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సందే కిరణ్, ఉపాధ్యక్షులుగా దాసరి శ్రీశైలం, రాశిక వెంకటేష్, ప్రధానకార్యదర్శిగా గంటేల నరేష్, కోశాధికారిగా గుండబోయిన వెంకటేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తీదేడు సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ యాదవ్, గడ్డం పురుషోత్తం రెడ్డి, సొసైటీ చైర్మెన్ లింగంపల్లి వెంకటయ్య,మాజీ ఎంపిపి వంకుడొత్ రవి,వర్కింగ్ ప్రెసిడెంట్ కసారపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామంలో గురువారం లెప్రసీ జిల్లా నోడల్ అధికారి ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి ప్రజలకు కుష్టు వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఎల్. జ్యోతి, ఆశ వర్కర్లు పద్మ ,సైదాబి తదితరులు పాల్గొన్నారు.

చెర్వన్నారం వాసికి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్

నవతెలంగాణ-కట్టంగూర్



మండలంలోని చెర్వన్నారం గ్రామానికి చెందిన సూరారపు వెంకన్నకు ఉస్మానియా విశ్వవిద్యాలయం జువాలజీ విభాగంలో ఆయన చేసిన పరిశోధనలకుగాను డాక్టరేట్‌ను ప్రకటించింది. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. విశ్వవిద్యాలయ ఆచార్యులు డాక్టర్ జోగినపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో టాక్సీలాజికల్ అసెస్మెంట్ ఆఫ్ ఫ్లోరైడ్ ఇన్ మోడల్ ఆర్గనిజం, బయో రెమిడీయేషన్ యూజింగ్ నావెల్ బ్యాక్టీరియా స్పీసిస్ ఏరోనామాస్ కావే జేవీఆర్‌వీఎస్ 6 అనే అంశంపై విస్తృత పరిశోధనలు గావించినందుకు డాక్టరేట్ దక్కినట్లు తెలిపారు. పరిశోధన పత్రాలను అనేక జాతీయ, అంతార్జాతీయ సెమినార్లకు, వర్కుషాప్‌లకు సమర్పించినట్లు పేర్కొన్నారు. తన పరిశోధనకు సహకరించిన ఆచార్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-మాడుగులపల్లి

ప్రతిరోజు పేద ప్రజల బాధ కోసం పరితపిస్తూ వారికి అండగా ఉంటూ ఆర్థిక తోడుపాటున అందిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు పిల్లి రామరాజుయాదవ్ గురువారం మండలంలోని చెరువుపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన కోలగట్ల వెంక రెడ్డి కుటుంబానికి , అదే గ్రామానికి చెందిన మర్రి కలమ్మ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో వారి కుటుంబానికి ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందజేసి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, ఒడ్డె సైదిరెడ్డి, నాగరాజు, కలమ్మ,వెంకటమ్మ,సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ-నల్లగొండ



స్పెక్ట్రా గ్రూప్ ఆఫ్ కంపెనీ సీఈఓ జగన్మోహన్ పుట్టినరోజు సందర్భంగా జేజీఎం నెహ్రూ ఆధ్వర్యంలో పట్టణంలోని రాజీవ్ గృహకల్పలో గురువారం బీద కుటుంబాలకు బియ్యం, నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెక్ట్రా గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేతల పుట్టినరోజు వేడుకలను పరిష్కరించుకొని పేద కుటుంబాలను గుర్తించి కంపెనీ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులను అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పెక్ట్రా కంపెనీ సీఎంఎంలు పెరికె సహదేవ్, ఆంజనేయులు, ఆర్. సైదులు, అజయ్ కుమార్, ఎంఎంలు దాసరి కృష్ణ, మోలుగు కిషన్, సురేందర్, సత్తయ్య ఇందిరమ్మ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్తకొండ నరసింహ, కాలనీవాసులు పాల్గొన్నారు.



స్కూల్ బ్యాగ్స్ వితరణ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

చెర్వుగట్టు సర్పంచ్ మల్ల బాలక్రిష్ణ పుట్టినరోజు సందర్భంగా గురువారం చెర్వుగట్టు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులందరికీ స్కూల్ బ్యాగ్స్ వితరణ చేశారు. నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, జడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మెన్ రేగట్టే మల్లిఖార్జున్ రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాలకృష్ణ పలు సేవా కార్యక్రమాలలో భాగంగా వృద్ధులకు పండ్లు పంపిణీ చూశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, అంగన్వాడీ సూపర్వైజర్లు సరిత, అంజలి వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక హజ్రత్ దావుద్ షాలిషరీఫ్ ఉర్సు

నవతెలంగాణ-చింతపల్లి

మత సామరస్యానికి ప్రతీక హజ్రత్ దావుద్ షాలిషరీఫ్ ఉర్సు అని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం చింతపల్లి మండలం వింజమూరి గ్రామంలోని దావుద్ షాలిషరీఫ్ ఉర్సు సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా



మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మెన్ చింతపల్లి జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, చింతపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్యా సాగర్ రావు, స్థానిక సర్పంచ్ దండెకార్ లలితాబాయి మోహన్, బీఆర్ఎస్ చింతపల్లి మండల ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, బీసీ సెల్ మండల అధ్యక్షులు అండేకార్ అశోక్, నాయకులు దండెకార్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

గుత్తా సుఖేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-దేవరకొండ



రాష్ట్ర శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ వద్ద ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పాల్గొని కేక్ కట్ చేశారు. మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ, ఎంపీపీ నల్లగాసు జాన్ యాదవ్, వంగాల ప్రతాపరెడ్డి, కంకణాల ప్రవీణ్ వెంకటరెడ్డి, కేతవత్ బాలునాయక్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, రైతుబంధు అధ్యక్షులు సిలిందాస్ కృష్ణయ్య, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మెన్ రహత్ అలీ, పున్న వెంకటేశ్వర్లు, వడ్త్యా దేవేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



చిట్యాలటౌన్ : శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం చిట్యాల పట్టణంలోని కనకదుర్గమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన వేడుకలో గుత్త వెంకట్ రెడ్డి ట్రస్టు చైర్మెన్ గుత్తా అమిత్‌రెడ్డి సమక్షంలో గుత్త జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సుంకరి యాదగిరి ధనమ్మ, మార్కెట్ కమిటీ చైర్మెన్ జడల ఆది మల్లయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆవుల అయిలయ్య యాదవ్, పార్టీ ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి :శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం కొండమల్లేపల్లి పట్టణంలో రైతుబంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తా సెంటర్ వద్ద కేక్ కట్ చేసి ఘనంగా సుఖేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం మండల పరిధిలోని కేష్యా తండా గ్రామం వద్ద ఉన్న తెలంగాణ బదురుల పాఠశాలలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసి విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆర్.దసూరునాయక్, జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్ రెడ్డి, కాశయ్య, మాడుగుల యాదగిరి, గుమ్మడల్లి సర్పంచ్ గుండెబోయిన లింగం "హదవ్, అబ్బనబోయిన శ్రీనివాస్ "హదవ్, రావుల వెంకటయ్య, బదురుల పాఠశాల నిర్వాకులు భాస్కర్, రాజు, విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.



ఉపాధిహామీ కార్యాలయంలో కరెంట్ లేక ఇబ్బందులు

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండల కేంద్రంలో ఉపాధి హామీ కార్యాలయంలో కరెంటు లేకపోవడం వల్ల ఉపాధి హామీలో పనిచేసిన కూలీల బిల్లులు చేయడానికి సిబ్బంది నానా ఇబ్బందులు పడుతున్నారని సామాజిక కార్యకర్త తగరం శ్రీను అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న మహాత్మా గాంధీ ఉపాధి హామీ కార్యాలయంలో విద్యుత్ అధికారులు కరెంట్ నిలిపివేయడంతో బిల్లులు చెల్లించక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఉపాధి హామీ పనులు మండల పరిధిలోని పలు గ్రామాలలో చేసిన పనులకు కార్యాలయంలో సిబ్బందికి విద్యుత్ లేక బిల్లులు చేయడం లేదన్నారు. మండల పరిషత్ అధికారి ఆధీనంలో నడుస్తున్న ఈ కార్యాలయంలో విద్యుత్ కొరత వల్ల కార్యాలయ సిబ్బంది విధులను ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. ఉపాధి హామీ రోజువారి పనికి పోయిన కూలి వారి బిల్లులు ఎలా చెల్లిస్తారన్నారు. విద్యుత్ సంబంధిత అధికారులు ఆలోచించి మండలంలోని ఉపాధి హామీ కార్యాలయంలో విద్యుత్ లేనందున విద్యుత్ పునరుద్ధరణ చేయాలని కోరారు.

మెనూ సక్రమంగా పాటించాలి

నవతెలంగాణ-చింతపల్లి



ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం మెనూ సక్రమంగా పాటించాలని మండల విద్యాధికారి గురువారావు అన్నారు. గురువారం చింతపల్లి మండల కేంద్రంలోని మండల ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెనూ సక్రమంగా పాటించాలని, రుచికరమైన శుభ్రమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీకి సూచించారు. వారి వెంట పాఠశాల మాజీ యాజమాన్య కమిటీ చైర్మెన్ మొక్తాల శేఖర్ ముదిరాజ్, ప్రధానోపాధ్యాయులు కొండూరు ఆంజనేయులు,.పలువురు ఉపాధ్యాయులు ఉన్నారు.

వంజరి భవన్ నిర్మాణ భూమిపూజ కార్యక్రమానికి తరలిరావాలి

నవతెలంగాణ -రామన్నపేట

ఈనెల 4 న ఉప్పల్ భగాయత్ లో నిర్మించనున్న వంజరి భవన్ భూమి పూజ కార్యక్రమనికి మండల వ్యాప్తంగా ఉన్న వంజరి కులస్తులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వంజరి సంఘం రాష్ట్ర నాయకులు రత్న భిక్షపతి, సాల్వేరు శ్రీనివాస్, బెండ క్రిష్ణ కోరారు. గురువారం మండల కేంద్రంలోని వంజరి వాడలో 2023 నూతన సంవత్సర క్యాలెండర్ ను స్థానిక నాయకులతో కలిసి రాష్ట్ర నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వంజరి సంఘం జిల్లా నాయకులు బట్టే కృష్ణమూర్తి, సాల్వేరు అశోక్, సాల్వేరు లింగం, జాడ సంతోష్, సాల్వేరు ప్రవీణ్, బట్టే క్రాంతి, ఆముద లక్ష్మణ్, కాలేరు నటరాజు, ఆముద అంజయ్య, ఎదుగని గోపాల్, ఎదుగని శ్రీనివాస్, జాడ మహేష్, రాజు, రాహుల్, శంకర్, రవి, రమేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

పేదల నోట్లో మట్టి కొడుతున్న కేంద్ర ప్రభుత్వం

నవతెలంగాణ -ఆలేరు రూరల్

గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేదల నోట్లో మట్టి కొట్టినట్లు చేస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌలు మండి పడ్డారు. గురువారం ఆలేరు మండలంలోని గుడ్లగూడం గ్రామంలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కేంద్ర బడ్జెట్ లో ఉపాధి హామీ హాహారా సబ్సిడీ రైతులకు ఇచ్చే ఏనుపుడు సబ్సిడీ పై బారి ఎత్తున కోత విధించడాం గ్రామీణ ప్రాంతా ఉపాధి హామీకి గత బడ్జెట్లో 89 వేల కోట్ల రూపాయలు కేటాయించిన మోడీ ప్రభుత్వం ఈ బడ్జెట్లో 60 వేల కోట్లు మాత్రమే కేటాయించిందని 50 శాతానికి పైగా నిధులు తగ్గించడం గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా పని కల్పించే బాధ్యతనుండి తప్పుకోవాలని చూడడం భాగమే దేశంలో 15 కోట్ల కుటుంబాలకు ఉపాధి దూరం చేయడం అవుతుంద అన్నారు. మన రాష్ట్రంలో 55 లక్షల జాబ్ కార్డులు కలిగిన కుటుంబాల పనిమీద తీవ్ర ప్రభావం పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బొమ్మకంటి బాలరాజు, చక్కెర పరశురాములు, మిట్ట బిక్షపతి ,ఆండాలు, లక్ష్మి, ఉపేంద్ర ,ఆండాలు తదితరులు పాల్గొన్నారు.

వడపర్తిలో కంటి వెలుగు శిబిరం తనిఖీ

నవతెలంగాణ -భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామంలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని కంటి వెలుగు రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ స్వప్న గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె కంటి వెలుగు వైద్య శిబిరాలపై ఆరా తీశారు. కంటి వెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు వైద్య అధికారి డాక్టర్ కాంచన, పర్యవేక్షకులు ప్రఫుల్ల దేవి, నవీన్, సురేష్, కిరణ్, సునంద, సాయి ప్రసన్న, సుగుణ, వైద్య సిబ్బంది లలితా, సంతోష, జానకి, అనిత , ఐలమ్మ , ప్రమీలపాల్గొన్నారు.

ఎంపీపీ దంపతులకు సన్మానం

కొండమల్లేపల్లి :కొండమల్లేపల్లి పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు నందు నూతనంగా నిర్మించిన వినాయక దేవాలయం నందు రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించగా ఈ పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలు హజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం కాలనీవాసులు ఎంపీపీ దంపతులకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ గౌడ, సీఐ రవీందర్ ,ఎస్సై నారాయణరెడ్డి, వార్డు సభ్యులు శ్రీను, తోటపల్లి కిరణ్, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.